నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
శుక్రవారం | 26 జనవరి 2024 | www.navatelangana.com

రోడ్డు ప్రమాద స్పాట్ల పరిశీలన



నవతెలంగాణ జోగిపేట

నేషనల్ హైవే 161 రోడ్డుపై ప్రతినిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాద స్థలాలను గురువారం అందోల్ జోగిపేట ఆర్డీఓ పాండు, ఆర్ అండ్ బీ ఈఈ రాంబాబు, జోగిపేట సీఐ నాగరాజు, మున్సిపల్ కమిషనర్ తిరుపతి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో మండల పరిధిలోని అల్మాయిపేట నుంచి జోగిపేట మున్సిపల్ కేంద్రం ప్రధాన రోడ్డు గుండా ఉన్న 161 నేషనల్ హైవే రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. జోగిపేట మున్సిపల్ కేంద్రంలో మధ్యలో ఉన్న డివైడర్‌కు అక్కడక్కడదారులు విడిచిపెట్టడంతో ప్రమాదాలు జరిగి ప్రార్ధన నష్టం జరుగుతుందని గుర్తించారు. ఫైర్ స్టేషన్ వద్ద బృందావన్ కాలనీలోకి వెళ్లేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాహనదారులు అక్కడ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రాజకీయంగా వెనకబడిన ముదిరాజులు



నవతెలంగాణ-చిన్న కోడూరు

రాష్ట్రంలో ముదిరాజులు రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారని సిద్దిపేట జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తుపాకుల బాల్ రంగం అన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంలోని పెద్దమ్మ దేవాలయం ఆవరణలో ముదిరాజులతో గురువారం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముదిరాజులు రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్నారన్నారు. రాష్ట్రంలో బీసీలలో అత్యధిక జనాభా కలిగి ఉన్నామని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు మనమే సాధించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు ముదిరాజ్‌లను బీసీ-డీ నుండి బీసీ-ఏ లోకి మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో సభ్యత్వాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జంగిటి శ్రీనివాస్, ముత్యం, మెడికాయల వెంకటేశం, జర్నలిస్టుల సంఘం ఉపాధ్యక్షుడు తుమ్మల తిరుపతి, కొత్త శంకర్ పాల్గొన్నారు.

ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు



నవతెలంగాణ-రాయపోల్

ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటే వజ్రాయుధమని, ప్రజాస్వామ్యంలో ప్రజలే కీలకమని వయోజనలకు ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కును భారత పౌరులు కలిగి ఉండాలని రాయపోల్ తహశీల్దారు దివ్య అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. గ్రామంలో వృద్ధ ఓటర్లను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఐ భాను ప్రకాష్, జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, అంగన్ వాడి టీచర్లు రేఖ, పద్మ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి పునాది ఓటు



నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

ప్రజాస్వామ్యానికి పునాది ఓటు అని తహసీల్దార్ సలీం అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామంలో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ముందుగా గ్రామంలో ఓటు పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. నూతనంగా ఓటు హక్కు పొందిన యువతులను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏర్వ రమేష్, ఆర్ఐ బాలయ్య ,పంచాయతీ సెక్రెటరీ యాదగిరి, సుమతి తదితరులు పాల్గొన్నారు.

సమష్టి సహకారంతో గ్రామాల అభివృద్ధి



నవతెలంగాణ-పటాన్ చెరు

ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో రూ.1.76 కోట్లతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, మహిళా సమాఖ్య భవనం, అంబేద్కర్ యువజన సంఘం, బుడగ జంగాల సంక్షేమ సంఘం భవనాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. రుద్రారంలో నూతన భవనాల నిర్మాణాలకు కోటి 16 లక్షల రూపాయలు కేటాయించిన ఎంఎస్ ఎన్ పరిశ్రమకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీటీసీలు మన్నె రాజు, హరిప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్, పంచాయతీరాజ్ డిఇ సురేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

తేనెటీగల దాడిలో పలువురికి గాయాలు



నవతెలంగాణ-నార్సింగి

చెట్ల కింద నిలుచున్న వారిపై తేనెటీగలు దాడి చేసిన సంఘటన మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో చోటు చేసుకుంది. తహసీల్దార్ కార్యాలయం దగ్గర ఉన్న చెట్ల కింద నార్సింగికి చెందిన కొంత మంది గుంపులుగా నిలబడ్డారు. ఒక్కసారిగా తేనెటీగలు వారిపై దాడి చేశాయి. సమీపంలో ఉన్న బీసీ హాస్టల్ విద్యార్థులు భోజన విరామంలో బయటకు రాగా తేనెటీగలు వారిపై కూడా దాడి చేశాయి. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. గాయపడిన వారిని నార్సింగి ప్రాథమిక ఆసుపత్రికి తరలించారు. మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవికుమార్ క్షతగాత్రులకు చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం మెదక్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం డా. రవికుమార్ మాట్లాడుతూ తేనెటీగల దాడిలో పది మంది వరకు గాయపడ్డారని, గాయపడిన వారిలో గ్రామస్తులు, బీసీ హాస్టల్ విద్యార్థులు ఉన్నారని అన్నారు. స్వల్పంగా గాయాలైన ఇద్దరికీ చికిత్స అందించామని, తీవ్రంగా గాయాలైన 8 మందికి మెరుగైన వైద్యం కోసం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరించినట్లు తెలిపారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మండలం గోసాన్‌పల్లి, పెద్దచీకోడ్ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను గురువారం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. గోసాన్ పల్లిలో ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, పెద్ద చీకోడు గ్రామంలో నిర్మించిన రైతు వేదిక భవనం రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన కూరగాయల మార్కెట్ సముదాయం, రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన మన ఊరు- మనబడి నూతన భవనం, రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్నిరూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన బీసీ (రజక) కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. సర్పంచ్‌లు దొందడి లక్ష్మి నర్సారెడ్డి, తౌడ శ్రీనివాస్,ఎంపిటిసిలు పొలబోయిన లక్ష్మీనారాయణ గౌడ్,లచ్చమ్మ గారి రామిరెడ్డి,జెడ్పిటిసి కడతాల రవీందర్ రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ జ్యోతి కృష్ణ,బీఆర్ఎస్ నాయకులు కొత్త కిషన్ రెడ్డి, దొంతటి తిరుపతిరెడ్డి,జగన్ గౌడ్,సంఘం ప్రభాకర్,వెంకట్ చారి పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ పంపిణీ



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం దానంపల్లి గ్రామ జెడ్పీ హైస్కూల్లో గురువారం మాజీ సర్పంచ్ మాదాసు మల్లేశం విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ,ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, తిరుపతి, లింగారెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, గణేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

గాగిల్లాపూర్‌లో ముగిసిన క్రికెట్ టోర్నీ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, ఉప సర్పంచ్ మేక మాధవి గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ క్రీడోత్సవాలు గురువారం ముగిసాయి. మొదటి స్థానంలో నిలిచిన మద్దూరు జట్టుకు రూ.15 వేలు, ట్రోఫీ, ద్వితీయ స్థానంలో నిలిచిన గాగిలాపూర్ జట్టుకు రూ.10 వేలు, ట్రోఫీ అందజేశారు. కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

జెండా గద్దెల వద్ద అంబేద్కర్, రాజ్యాంగ పుస్తకం పెట్టాలి



నవ తెలంగాణ - సిద్దిపేట

ఈ నెల 26వ తేదీన జాతీయ జెండావిష్కరణల వద్ద అంబేద్కర్, రాజ్యాంగ పుస్తకం పెట్టాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రోల్ల రవిబాబు కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ రథయాత్ర కార్యక్రమాన్ని స్థానిక బీజేఆర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ముస్తాబాద్ చౌరస్తా వరకు నిర్వహిస్తామని, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, భారత రాజ్యాంగ ప్రేమికులు అందరూ పాల్గొనాలని కోరారు. గల్లీ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు తప్పనిసరిగా భారత రాజ్యాంగానికి జిల్లా ప్రతినిధిగా ఉన్నా జిల్లా కలెక్టర్ బాధ్యత వహించి జాతీయ జెండా వద్ద బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతిమ, భారత రాజ్యాంగ పుస్తక ప్రతిమను ఉండే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా నాయకులు సురేష్, డిబి రాజ్ , జ్యోతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

చీకట్లోనే చివరి మజిలీ

- స్మశానవాటికలో విద్యుత్, నీటి సౌకర్యం కరువు
- అధికారుల నిర్లక్ష్య ధోరణి
- నెరవేరని ప్రభుత్వ ఆశయం
- అందుబాటులోకి తీసుకురావాలని సర్పంచుల విజ్ఞప్తి



నవతెలంగాణ - ఝరాసంగం

ఆఖరి మజిలీ సజావుగా సాగాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి వైకుంఠ ధామాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. నాలుగేళ్ల క్రితం ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో నిధులు కేటాయించింది. నాలుగేళ్ల క్రితం పనులు చేపట్టారు. కొన్ని వైకుంఠధామాలు పూర్తయినా పగుళ్లు ఏర్పడిన పరిస్థితి నెలకొంది. పూర్తయిన వైకుంఠ ధామాల్లో నీటి వసతి, విద్యుత్ సౌకర్యం లేక నిరుపయోగంగా మారాయి. వినియోగంలోకి రాకుండానే శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. వైకుంఠ ధామాల నిర్వాహణపై అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల ప్రభుత్వ ఆశయం నెరవేరడం లేదు. మండలంలోని 33 గ్రామ పంచాయతీలున్నాయి. ఉపాధి పథకం కింద 28 గ్రామ గ్రామ పంచాయతీలకు రూ.11.50 లక్షలు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా మిగతా 5 గ్రామ పంచాయతీల వైకుంఠధామాలకు రూ.10.50 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. నాలుగేళ్ల క్రితం ఆర్భాటంగా వైకుంఠధామాల నిర్మాణం చేపట్టారు. నిర్మించిన వాటికి నీటివసతి, విద్యుత్ సౌకర్యం కల్పించలేదు. వైకుంఠధామాల వద్ద విద్యుత్ సౌకర్యం లేక బోరు మోటార్లు నడవని పరిస్థితి నెలకొంది. బోరు మోటార్లు పని చేయకపోవడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చుకోవాల్సి పరిస్థితులు నెలకొన్నాయి. విద్యుత్ కనెక్షన్ కోసం అధికారులను అడిగితే గ్రామానికి వైకుంఠధామాలు దూరంగా ఉన్నందున ఖర్చు ఎక్కువ అవుతుందని అధికారులు చెప్తున్నారు. దగ్గర్లో ఉన్నవాటికి విద్యుత్ సరఫరా చేయడానికి అధికంగా బిల్లులు వస్తాయని సర్పంచులు ఆందోళన చెందుతున్నారు. మరికొన్ని గ్రామాల్లో మరుగుదొడ్లు, నల్లాలు ఏర్పాటు చేసిన అక్కడ అస్సలే బోరు బావులు లేవు. ఉదాహరణకు చీలేపల్లి తండాలో గ్రామానికి 1.1/2 కిలో మీటర్ల దూరంలో పంచాయతీ రాజ్ శాఖ కింద వైకుంఠ ధామం నిర్మించారు. ఇప్పటివరకు అక్కడ విద్యుత్, నీటి సౌకర్యం కల్పించలేదు. నాలుగేండ్లు గడుస్తున్నా కనీసం వినియోగంలోకి తీసుకురాలేదు.

వృథాగా భవనాలు

స్మశానవాటికల్లో మహిళలు, పురుషులు స్నానాలు చేయడానికి వేర్వేరుగా స్నానపు గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ఇతర గదులు నిర్మించారు. అన్ని హంగులతో నిర్మించినప్పటికీ వాటికి నీటి వసతి కల్పించలేదు. దీంతో స్మశానవాటికల వద్ద నీటి కోసం ట్యాంకర్లు ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంటోంది. లేదంటే సమీపంలోని వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లక తప్పడం లేదు. దహనసంస్కారాలు అరకొర వసతుల మధ్య పూర్తి చేసుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన భవనాలు నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుతున్నాయి.



నెరవేరని ఆశయం

వైకుంఠధామాలు గ్రామాలకు దూరంగా నిర్మించారు. గ్రామం నుంచి వైకుంఠధామాల వరకు కరెంట్ స్తంభాలు వేయాల్సి ఉంది. గ్రామ పంచాయతీలు విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేసేందుకు పంచాయతీ నిధులు నుంచి ఖర్చు చేయాల్సి ఉంది. ఇందుకోసం రూ.1 లక్ష నుంచి రూ.మూడు లక్షల వరకు ఖర్చు అవుతుందని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. గ్రామపంచాయతీపై అదనపు భారం పడే అవకాశం ఉండడంతో ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా వైకుంఠధామాలు వృథాగా మారుతున్నాయి. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన వైకుంఠధామాలకు విద్యుత్ సౌకర్యంతో పాటు వసతులు



కల్పించకపోవడంతో ప్రభుత్వ ఆశయం నెరవేరడం లేదు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎమ్మెల్యే చొరవ చూపాలి

స్మశానవాటికలకు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి ఎమ్మెల్యే మాణిక్ రావు ప్రత్యేక చొరవ తీసుకుని విద్యుత్ అధికారులతో మాట్లాడి ఎమ్మెల్యే నిధులతో విద్యుత్ సౌకర్యం కల్పించి వైకుంఠథామాలను వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి. వసతులు కూడా పూర్తిస్థాయిలో కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి.

- ఆయా గ్రామాల సర్పంచ్‌లు

ఎల్లవేళలా మోతీమాత ఆశీస్సులు ఉండాలి

- ఉప్పర్‌పల్లి తండాకు పీహెచ్‌సీ సబ్ సెంటర్ మంజూరు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర ప్రజలందరిపై మోతీ మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, మాత ఆశీస్సులతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం మొగుడంపల్లి మండలం ఉప్పర్‌పల్లి గిరిజన తండాలో మోతీమాత జాతరకు మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జహీరాబాద్ నియోజకవర్గంతో పాటు తండాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. గిరిజన నాయకుల కోరిక మేరకు వెంటనే ఆరోగ్య సబ్ సెంటర్‌ను మంజూరు చేసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. స్థానిక సమస్యలను గిరిజన నాయకులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దశలవారీగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ సురేష్ షెట్కర్, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ మక్షుద్, నాయకులు గుండారెడ్డి, హర్ష పటేల్, శంకర్ నాయక్ మోతిరామ్ హీరో నాయక్ కిషన్ సింగ్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

ఆలయ అభివృద్ధికి తమ ప్రభుత్వం హయాంలో కృషి చేశామని ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మోతీమాత జాతరకు వారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర టి ఎస్ ఐ డి సి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం టిఆర్ ఎస్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదడాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తారని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం స్టేట్ బ్యాంక్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా సంగారెడ్డిలోని స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలో శిక్షణ పొందిన 50 మంది మహిళలకు కలెక్టర్ కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ బి ఆర్ ఎస్ ఈ టి ఐ లో ఇస్తున్న శిక్షణలు మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. శిక్షణ సంస్థ కమిట్మెంట్తో శిక్షణ ఇచ్చినట్లయితే శిక్షణ ఫలవంతం అవుతుందన్నారు. మహిళలలో ఎంతో శక్తి, ఓపిక ఉంటుందని, ఏ సమస్య వచ్చినా ముందడుగు వేయాలని సూచించారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని , కుటుంబ ప్రోత్సాహం లభించినా, లభించ కున్నా వ్యక్తిగత అభివృద్ధి చెందాలని, అప్పుడే ఆత్మవిశ్వాసం ఉంటుందని కలెక్టర్ అన్నారు. శిక్షణ పొందిన మహిళలు తమకంటూ ఒక ఆదాయం వచ్చేలా వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవాలని, ఆ దిశగా అందరూ కృషి చేయాలని సూచించారు.శిక్షణ పొందిన వారికి అవసరమ్యెన రుణ సదుపాయం కల్పిస్తామని స్టేట్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రోహిత్ కుమార్ తెలిపారు.జిల్లా కలెక్టర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆర్ సె టీ లో మగ్గం శిక్షణ పొందుతున్న మహిళలతో ముచ్చటించారు. మగ్గం వర్క్ పనులను పరిశీలించారు.సమావేశంలో సంగారెడ్డి స్టేట్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ సూర్య ప్రకాష్ రావు, సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, తాసిల్దార్, ఆర్ సె టీ డైరెక్టర్ వంగా రాజేంద్రప్రసాద్, శిక్షకులు శివ శంకర్, నర్సింలు, ప్రశాంతి పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- ఎం.వి యాక్ట్ ను రాష్ట్రంలో అమలు చేయొద్దు
- సీఐటీయూ మెదక్ జిల్లా కోశాధికారి నర్సమ్మ
- కలెక్టర్ రాజర్షిషాకు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ - మెదక్

రవాణా రంగంలో పని చేస్తున్న కార్మికుల సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ పేర్కొన్నారు. గురువారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెదక్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ కార్మికులు, ఆటో, ప్రైవేట్ బస్ డ్రైవర్స్‌తో కలిసి కలెక్టర్ రాజర్షి షాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సమ్మ మాట్లాడుతూ ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ కార్మికులు, ఆటో, ప్రైవేట్ ఆర్టీసీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంలో సుమారు 25 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకం వలన ఆటో రంగం పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులను పట్టించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నప్పటికీ ఉదాసీనతగా వ్యవహరించడం సరికాదన్నారు. కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని, పిల్లల చదువులు, కార్మికులకు భీమ సౌకర్యం, పిల్లల పెళ్లిలకు సహకారం వంటివి సంక్షేమ బోర్డులో పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులందరికీ జీవిత భీమా రూ.4,500 సౌకార్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత 106 (1)(2) ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎం.వి యాక్ట్ 2019 చట్టం మూలంగా అనేక మంది కార్మికులు తప్పులేకున్నా యాక్సిడెంట్స్ జరిగిన చొటనే ఉండాలంటే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తుచేశారు. కేరళ తరహాలో కార్మికులకు ఆన్ లైన్ ఆప్ తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, బాబ్లు, బాబు, సంతోష్, సద్దాం, భువనేశ్వర్, ఉదయ భాను, ప్రశాంత్, యాదుల్, మన్సూర్, షఫీ, గౌస్, షాబుద్దీన్, నవీన్, నజీర్, కైరుద్దీన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ధరణి తెచ్చిన చిక్కు

- ఒకరి భూమి మరొకరికి బదిలైన వైనం
- రెండేండ్లుగా అధికారుల చుట్టూ పట్టాదారుడి ప్రదక్షిణలు
- ఎమ్మెల్యే స్పందించి న్యాయం చేయాలని రైతు దంపతుల విజ్ఞప్తి



నవతెలంగాణ-బెజ్జంకి

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ధరణి పోర్టల్ వల్ల నిరుపేద రైతులకు తిప్పలు తప్పడం లేదు. ఒక రైతు భూమి మరో రైతు పేరున బదిలీ చేయడంతో బాధిత రైతు దంపతులు కన్నీరుమున్నీరవుతున్నారు. రెండేండ్లుగా అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేసినా సమస్య పరిష్కారంకాక తీవ్ర ఆందోళనక గురవుతున్నారు అసలు పట్టాదారులు. మండలంలోని దాచారం గ్రామ శివారులోని సర్వే నంబర్ 229/బీలో 0.36 గుంటలు, 362/బీలో 0.27 గుంటల భూమిని పెద్ది లక్ష్మి వద్ద నుంచి రూ.1.60 లక్షలకు దయ్యాల బీరయ్య 2013 మార్చి 2న కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. భూముల సంరక్షణకు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ధరణి పోర్టల్‌లో సర్వే నంబర్ 229/బీలో ఉన్న 0.36 గుంటల భూమి స్థానిక అమరగొండ రాజు పేరున బదిలీ అయ్యింది. బాధిత రైతు దయ్యాల బీరయ్య తన కూతురి వివాహనికి భూమిని విక్రయించడానికి యత్నించాడు. తన భూమి మరొకరి పేరున బదిలీ అయినట్లు తెలియడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. బదిలీ అయిన భూమిని తన పేరు మీద చేయాలని రైతు అమరగొండ రాజును ప్రాదేయపడినా కనికరించకుండా బెదిరిస్తున్నాడని దయ్యాల బీరయ్య వాపోతున్నాడు. ఎమ్మెల్యే స్పందించి అధికారులతో క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి న్యాయం చేయాలని బీరయ్య వేడుకుంటున్నాడు.

బెదిరింపులు

మా భూమిని మాకు బదిలీ చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తే... మాది అధికార ప్రభుత్వమని, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని రైతు అమరగొండరాజు బెదిరిస్తున్నాడు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి మాకు న్యాయం చేయాలి.

- దయ్యాల సుగుణ బీరయ్య, దాచారం

బీఆర్ఎస్ హయాంలో ఎంతో అభివృద్ధి



నవతెలంగాణ-తొగుట

బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. దుబ్బాక ఎన్నికల్లో బొక్క బోర్లా పడ్డ రఘునందన్ రావుకు ఇంకా జ్ఞానోదయం కాలేదని, ఇష్టారీతిగా మాట్లాడితే సహించేది లేదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. గురువారం తొగుట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పెద్ద మసాన్‌పల్లిలో మీడియాతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుణ్యమా అని ఈ ప్రాంతంలో మల్లన్న సాగర్, కొండ పోచమ్మ ప్రాజెక్టు నిర్మాణం చేయడంతో సాగునీటి కష్టాలు పోయాయన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమల కొమురయ్యవైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి, సర్పంచ్ లు సిలివేరి జ్యోతి మల్లారెడ్డి, మంగ రేణుకా నర్సింలు, సీరినేని గోవర్ధన్ రెడ్డి, మెట్టు వరలక్ష్మి స్వామి, గంగని గళ్ళ మల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షు డు జీడిపల్లి రాంరెడ్డి, ఎంపీటీసీ వేల్పుల స్వామి, మాష్టి సుమలత కనకయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ దూలం బైరా గౌడ్ పాల్గొన్నారు.

డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు తాగునీరు అందించాలి



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లకు తాగు నీటిని అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం డబుల్ బెడ్ రూం కాలనీ వాసులతో కలిసి పంచాయతీ కార్యదర్శి పులి బాలయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ గ్రామ పరిధిలోని ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసముంటున్న కాలనీవాసులకు గత కొన్నాళ్లుగా మిషన్ భగీరథ నీరు సక్రమంగా రాక బోరు బావుల నుండి నీరు తెచ్చుకుంటూ తాగునీటి సమస్యతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాలనీవాసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే గ్రామపంచాయతీ వాగు నీటిని అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాలనీ వాసులు అనుముల చంద్రకళ, తుంగ సౌజన్య, వేముల కళావతి, బోయిని పోచవ్వ, తుంగ సుశీల, జనగాం నిర్మల, సూరబోయిన పద్మ, శనిగరం రమ, జంగిటి జ్యోతి, మల్లం శారద, ఎండీ. జరీనా, వేముల కనకయ్య, మల్లం కనకయ్య, యాదగిరి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మర్కుక్ మండల ఇంచార్జిగా గుర్వని నరేష్



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో గురువారం మర్కుక్ మండలం ఇంచార్జిగా గుర్వని నరేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మర్కుక్ మండలం తెలంగాణ ఎమ్మార్పీఎస్ ఇంచార్జిగా ఎన్నికైన నరేష్ మాట్లాడుతూ తనను మండల ఇంచార్జిగా నియమించినందుకు రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ నాయకులకు కృతజ్ఞతలు,తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నాల కుమార్, జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్, సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి దేవులపల్లి రాజేందర్, గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి గడ్డం వెంకటేష్, దుబ్బాక ఇంచార్జి బాలిగారి కృష్ణ, జిల్లా నాయకులు కటుకూరి పరిషరాములు తదితరులున్నారు.

జోగిపేటలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



నవతెలంగాణ-జోగిపేట

నథింగ్ లైక్ ఓటింగ్ ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని జోగిపేట పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం నుండి క్లాక్ టవర్ మీదుగా గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం వరకు ఆయా శాఖల అధికారులు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆందోల్ జోగిపేట ఆర్డీవో పాండు అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. నూతనంగా ఓటర్లుగా నమోదైన యువతీ యువకులను సన్మానించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఆంథోని డియోనిసియో, ఎంఈఓ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, ఎస్సై అరుణ్ కుమార్, ఎంఈవో కృష్ణ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, లెక్చరర్ లు అడవి రాజు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రాణే(మద్రాస్) లిమిటెడ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం


రోడ్డు భద్రతా వారోత్సవాలు పురస్కరించుకుని బొల్లారంలోని రాణే (మద్రాస్) లిమిటెడ్ పరిశ్రమ యాజమాన్యం, ఉద్యోగుల ఆధ్వర్యంలో గురువారం గాంధీ విగ్రహం వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు, త్రిబుల్ రైడింగ్, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరుతూ వాహన చోదకులకు చాక్లెట్లు పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పరిశ్రమ ప్లాంట్ హెడ్ మణికందన్,హెచ్ ఆర్ డి జనరల్ మేనేజర్ సి హెచ్ మహేశ్వర రావు,సేఫ్టీ ఆఫీసర్ ఎ.చైతన్య కుమార్, సెక్యూరిటీ ఇన్చార్జి రామ్ కుమార్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అధికారుల పైరవీల హోరు

- జహీరాబాద్ నియోజకవర్గంలో అందినకాడికి దండుకుంటున్న వైనం

నవతెలంగాణ-జహీరాబాద్

జిల్లాలో జహీరాబాద్ నియోజకవర్గ పరిస్థితి భిన్నంగా తయారైంది. ఇటీవల నిర్వహించిన శాసనసభ ఎన్నికల్లో జహీరాబాద్ నుంచి టీఆర్ఎస్ అభ్యర్థి కే.మాణిక్యరావు శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో రావడంతో జహీరాబాద్ నియోజకవర్గంలో విభిన్న పరిస్థితులు నెలకొంటున్నాయి. పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తే తమ బదిలీలు తప్పనిసరి అన్న సంకేతాలు రావడంతో ఇప్పటికే మూడు సంవత్సరాలు నిండిన అధికారులు తమ శాఖలలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు పాత తేదీల్లో రికార్డులు నమోదు చేస్తూ పెద్ద మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జహీరాబాద్ నియోజకవర్గంపై మాజీ మంత్రి హరీష్‌రావు ప్రత్యేక దృష్టి సాధించినందున ఇక్కడ అధికారులు తాము ఆడిందే ఆట పాడిందే పాటల కొనసాగింది. ప్రస్తుతం కూడా కొనసాగించేందుకు అధికారులు తమదైన శైలిలో వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. శాసనసభ్యునిగా ఎన్నికైన మాణిక్యరావు అధికారులకు సూచనలు చేస్తే వాటిని అధికార పార్టీ వారు వ్యతిరేకిస్తున్నారని బహిరంగంగానే వినిపిస్తోంది. అధికార పార్టీ నాయకుల మాట వినకుండా.. శాసనసభ్యుడి ఆదేశాలు పాటించకుండా అధికారులు తమదైన శైలిలో వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీన్ని అదునుగా చేసుకున్న కొందరు అధికారులు కాంట్రాక్టర్ల వద్ద, వివిధ రకాల వ్యాపారస్తుల వద్ద నుండి పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకొని అనుమతులు ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి 10 గంటలకే వ్యాపార సముదాయాలు మూయిస్తున్న అధికారులు జహీరాబాద్‌లో మాత్రం తమకు అనుకూలమైన వారికి అన్ని విధాలా సహకరిస్తూ వ్యాపారాలు నిర్వహించుకునేందుకు అనుమతులు ఇస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తే... ఫిర్యాదుదారుల సమాచారాన్ని వ్యాపారస్తులకు ఇవ్వడంతో స్థానికంగా శాంతి భద్రతలకు భంగం వాటిల్లే ప్రమాదం నెలకొంటోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో నీమ్స్ పరిశ్రమలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన వివిధ పరిశ్రమల నిర్వాహకులకు వివిధ అనుమతులు ఇచ్చేందుకు బదిలీపై వెళుతున్న అధికారులు పెద్ద మొత్తంలో ముడుపులు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తం బెల్ట్ షాపులను కట్టడి చేసినా జహీరాబాద్‌లో మాత్రం బెల్ట్ షాపులు మూడు క్వార్టర్లు ఆరు ఫుల్ బాటిళ్లుగా కొనసాగుతూనే ఉన్నాయి. పోలీస్, ఎక్సైజ్ అధికారులకు వైన్ షాపుల నిర్వాహకులు మామూళ్లు చెల్లించి తమ వ్యాపారాలకు ఆటంకం లేకుండా చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. గ్రామాల్లో పాల వాహనాల కంటే ముందు బెల్ట్ షాపులకు వాహనాల్లో మద్యం చేరుతోంది. జహీరాబాద్ ఇండస్ట్రియల్ పార్కులో ఏర్పాటైన నూనెల తయారీ పరిశ్రమల నుంచి వదులుతున్న కాలుష్యం పక్కనే ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినుల పట్ల శాపంగా మారింది. నూనెలు తయారు చేస్తున్న పరిశ్రమల కాలుష్యం కారణంగా పాఠశాలలోని విద్యార్థినులకు అలర్జీతో పాటు రకరకాల వ్యాధులు సోకుతున్నాయని, ఈ పరిశ్రమలపై చర్యలు తీసుకో వాలని కోరుతూ పొల్యూ షన్ కంట్రోల్ బోర్డ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. పీసీబీలోని జిల్లాస్థాయి అధికారులు తాము బదిలీపై వెళుతున్నా మని ఇటీవల జహీరాబాద్‌లోని పలు పుణ్యక్షే త్రాలను దర్శనం చేసుకుని వివిధ పరిశ్రమల వద్ద నుండి పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణలున్నాయి. పేపర్లో వార్తలు రాసిన అనంతరం విచారణకు వచ్చిన అధికారులకు రెండింతల లంచం ఇస్తే ఎలాంటి చర్యలు తీసుకోకుండా వెళ్లిపోతారని బూచినెల్లిలోని నూనె మిల్లు యజమాని బహిరంగంగా పేర్కొనడం గమనార్హం. ఈ విషయాన్ని ఇంటెలిజెన్స్ అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



పాదయాత్రగా తిరుపతికి బయలుదేరిన బొల్లారంవాసులు



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

మూడోసారి బొల్లారం నుండి తిరుపతికి పాదయాత్రగా కాటారం చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో స్థానికులు గురువారం బయలుదేరి వెళ్లారు. ఏడు కొండలవాడి దర్శనార్థం బొల్లారం మున్సిపాలిటీ నుంచి కాలినడకన బయల్దేరారు. కార్యక్రమంలో కాటారం శ్రీనివాస్, తరుణ్, నర్సింహా, సత్తయ్య ధర్మారెడ్డి, రాములు, చక్రపాణి, వెంకటేష్ గౌడ్, వెంకటేష్, కూర్మయ్య 11 మంది బొల్లారం లోని వేంకటేశ్వర స్వామి ఆలయం మరియు హనుమాన్ ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఈ ఉదయం బయలుదేరారు.

మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి విరాళం



నవతెలంగాణ ఐడిఎ బొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి రూ.50 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ బొల్లారంలో గుడి నిర్మిస్తున్నందుకు వారికి అభినందనలు తెలిపారు. కమిటీ సభ్యులు చంద్రారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భరత్ చారి, విటల్ చారి, అశోక్ చారి, విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు

సదాశివపేటలో కరాటే విద్యార్థుల మార్చ్



నవతెలంగాణ- సదాశివపేట

రిపబ్లిక్‌డేను పురస్కరించుకుని సదాశివపేట పట్టణంలో కరాటే మాస్టర్ మహేష్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందుతున్న దాదాపు 40 మంది విద్యార్థులు గురువారం ఉదయం జాగింగ్ చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు. ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకొంటె ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని తెలిపారు. కరాటే శిక్షణ పొందున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జనసంద్రంగా మారిన ఉప్పర్‌పల్లి తండా

- భారీగా తరలివచ్చిన గిరిజనులు
- మొక్కులు చెల్లించుకున్న ఎంపీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-జహీరాబాద్

మొగుడంపల్లి మండలం ఉప్పరపల్లి తండాలో మోతీమాత జాతర రెండోరోజు అంగరంగ వైభవంగా కొనసాగింది. బుధవారం జెండా ఊరేగింపుతో ప్రారంభమైన జాతర గురువారం వివిధ జిల్లాలో వివిధ రాష్ట్రాల నుంచి మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. కర్నాటక, మహారాష్ట్ర తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో గిరిజనులు, గిరిజనేతరులు వాహనాలు కట్టుకొని జాతరకు తరలిరావడంతో ఉప్పర్ పల్లి తండా జనసంద్రంగా మారింది. భారీ సంఖ్యలో భక్తులు రావడంతో డీఎస్పీ వి.రఘు నేతృత్వంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హెల్త్‌క్యాంపు ఏర్పాటు చేశారు. అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేశామని ఆర్డీవో వెంకారెడ్డి తెలిపారు. జాతరకు మంత్రి దామోదర్ రాజనర్సింహతో పాటు ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్యరావు, మాజీ ఎంపీ సురేష్‌షెట్కార్, మాజీ మంత్రి చంద్రశేఖర్, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రిపబ్లిక్‌డే వేడుకల్లో అంబేద్కర్ ఫొటో పెట్టాలి

- కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

రిపబ్లిక్ డే వేడుకల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని, రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేయించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ రిపబ్లిక్‌డే రోజు అంబేద్కర్ ఫొటో రాజ్యాంగానికి సంబంధం లేదని వ్యక్తుల ఫొటోలు పెట్టి దండలు వేస్తున్నారని గుర్తు చేశారు. అంబేద్కర్ ఫొటో పెట్టకుండా వివక్షత చూపుతున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకుందామనే అంశంపై ప్రతిజ్ఞ చేయించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, సంస్థలలో బాధ్యతగా గణతంత్ర వేడుకలు నిర్వహించడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. గణతంత్ర వేడుకలు నిర్వహించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దాస్, మండల నాయకులు మశ్చేందర్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకం



నవతెలంగాణ-పటీపల్లి

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమైనదని తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో అశోక్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యవసాయ మార్కెట్ నుండి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, ఎస్సై కోటేశ్వరరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, కాంగ్రెస్ యూత్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ జహీరాబాద్

ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అస్లం ఫరూక్ అన్నారు. ఓటరు దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రెవిన్యూ ఉద్యోగులు, మెప్మా ప్రతినిధుల ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 100 శాతం విద్యార్థులు ఓటరు కార్డు కలిగి ఉన్నందుకు అభినందించారు. తహసీల్దార్ రవీందర్, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ముహమ్మద్ ఘోస్, డిప్యూటీ తహసీల్దార్ సతీష్ ర్యాలీకి స్వాగతం పలికారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. వ్యాసరచన పోటీల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్, తహసీల్దార్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ అయేషా బేగం, డాక్టర్ సురేందర్, రాములు, ముజఫర్, తన్వీర్, జగన్, బాలాజీ, నాగరాజ్, బదర్ సుల్తానా, ప్రీతి, మస్రత్, అస్మా, డాక్టర్ ఇష్రత్, వాజిద్, సిద్దప్ప , పోలీస్ ప్రవీణ్, సత్యనారాయణ, భవానీ కార్యాలయ సిబ్బంది మరియు మెప్మా ప్రతినిధులు స్వర్ణ కుమారి, అనిత పాల్గొన్నారు.

బీఐఎస్ స్టాండర్డ్స్ క్లబ్ ప్రారంభం



నవతెలంగాణ-సంగారెడ్డి

గవర్నమెంట్ పాలిటెక్నిక్ సంగారెడ్డిలో గురువారం బీఐఎస్ స్టాండర్డ్స్ క్లబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఐఎస్ స్టాండర్డ్ ప్రొమోషన్ ఆఫీసర్ అభిసాయి మాట్లాడుతూ విద్యార్థులకు ఐఎస్ఐ మార్కు యొక్క ఆవశ్యకతను, కేర్ యాప్, బిఐఎస్ గురించి వివరించారు. బిఐఎస్ వెబ్సైట్ పై అవగాహన కల్పించారు . నగలపై ఉన్న హాల్మార్క్, పలు' వస్తువులపై ముద్రితమైన ఇండియన్ స్టాండర్డ్స్ యొక్క విశ్వసనీయత బిఐఎస్ కేర్ యాప్, బిఐఎస్ వెబ్ సైట్ ద్వారా ఏ విధంగా నిర్ధారించుకోవచ్చన్నది వివరించారు. బిఐఎస్ స్టేట్ రిసోర్స్ పర్సన్ ప్రభాకర్ విద్యార్థులకు స్టాండర్డ్ రైటింగ్ పోటీలు నిర్వహించి, నగదు బహుమతులను అందజేశారు. ఈ పోటీలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డా. ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ ఈలాంటి కార్యక్రమాలు పిల్లల సార్వజనిక వికాసానికి ఎంతో అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్షన్ హెచ్ ఓ డి డా. ఎస్. ఎన్. పద్మావతి, ఈసిఈ హెచ్ ఓ డి మల్లికార్జున్, ఈఈఈ కుమార్ , ఇతర అధ్యాపకులు, బిఐఎస్ మెంటర్ డా. జె.దీప్తి, హెచ్ ఓ డి ఆనంద్ పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



నవతెలంగాణ- సదాశివపేట

సదాశివపేట గ్రామ శివారులోని పంటలను జిల్లా వ్యవసాయ అధికారి గురువారం పరిశీలించారు. ఆకుకూరలు, జొన్న, వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ.అనిత, వ్యవసాయ విస్తరణాధికారి ఉమారాణి, రైతులు శ్రీధర్ రెడ్డి, శివరామకృష్ణ పాల్గొన్నారు.

భారత్ శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశం

నవతెలంగాణ-పటాన్‌చెరు

భారత్ శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశమని, చట్టబద్ధ పాలన, రాజ్యాంగ ఆధిపత్యం, నిష్పాక్షిక, అందుబాటులో ఉండే న్యాయ వ్యవస్థ వంటి ప్రధాన స్తంభాలపై నిలిచిన రాజ్యాంగం దాని సొంతమని నల్సార్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావు చెప్పారు. భారత గణతంత్ర దినోత్సవంలో భాగంగా, 'రాజ్యాంగం, సామాన్యుడిపై దాని ప్రభావం' అనే అంశంపై గురువారం ఆయన గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్‌హెచ్‌ఎస్)లో ఆతిథ్య ఉపన్యాసం చేశారు.రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడూ చదవాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెబుతూ, ముందుగా రాజ్యాంగాన్ని ఆకళింపు చేసుకుని, అందులో పొందుపరచిన ప్రాథమిక హక్కులు, నిర్దేశక సూత్రాలను అర్థం చేసుకుని, మనదైన ఒక అభిప్రాయానికి రావొచ్చని ప్రొఫెసర్ రావు సూచించారు. సామాన్య పౌరులు న్యాయస్థానాలను ఆశ్రయించడానికి, వారి ఫిర్యాదులను పరిష్కరించడానికి ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పీఐఎల్) యొక్క ప్రాముఖ్యతను వివరించారు.భారత రాజ్యాంగం ఏడు ఆలోచనలు, లక్ష్యాలు, రాజ్యాంగ రూపకల్పన, ప్రవేశిక, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక విధులు, రాజ్యాంగ మార్పుల గురించి ఆయన విడమరిచి చెప్పారు. భారత రాజ్యాంగం సజీవ పత్రమని, స్వాతంత్ర్య పోరాట విలువలను ప్రతిబింబిస్తూ న్యాయమైన, స్వేచ్ఛాయుత సమాజాన్ని సృష్టించేందుకు కృషి చేస్తోందన్నారు.కేశవానంద భారతి, మేనకా గాంధీ, అయోధ్య తీర్పు వంటి పలు మైలురాళ్ల వంటి కేసులను ఉటంకిస్తూ, న్యాయవ్యవస్థ, సమాఖ్యవాదం, భారత రాజ్యాంగ పరిణామాలను డాక్టర్ శ్రీకృష్ణదేవరావు వివరించారు. రాజ్యాంగం యొక్క డైనమిక స్వభావాన్ని, సామాజిక-రాజకీయ, ఆర్థిక సందర్భాలలో దానిని అర్థం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతలను ఆయన నొక్కిచెప్పారు.దీనితోపాటు, రాబోయే సంవత్సరాలలో ఉన్నత విద్య, అంతర్జాతీయకరణ, విద్యారంగాన్ని రూపొందించ డంలో సాంకేతికత పాత్ర, భవిష్యత్తులో సంభవించనున్న మార్పులను ఏకరువు పెట్టారు. గీతం గ్రంథాలయం ఉంచమని సూచిస్తూ, రాజ్యాంగ ప్రతులను ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావు విరాళంగా ఇచ్చారు.పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జీఎస్హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ జి.జోస్ స్వాతోపన్యాసం చేసి, అతిథిని సత్కరించారు. రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడూ చదవాల్సిన ఆవశ్యకత, భారత రాజ్యాంగం పరిణామం, భారతదేశంలో విద్య, దాని భవిష్యత్తు వంటి పలు అంశాలను స్పృజిస్తూ సాగిన ఆలోచనాత్మక ప్రసంగం విద్యార్థులు, అధ్యాపకులందరినీ ఆకట్టుకుంది.




ముస్తాబవుతున్న కార్యాలయాలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

గణతంత్ర దినోత్సవానికి మండలంలోని హద్నూర్ పోలీస్‌స్టేషన్, తహసీల్దార్, మండల ప్రజా పరిషత్, విద్యుత్ సబ్ స్టేషన్, ఎంఈఓ, వ్యవసాయ, ప్రభుత్వ పాఠశాలలను అందంగా ముస్తాబు చేశారు. గ్రామ పంచాయతీలు, అన్ని ప్రభుత్వ కార్యాలయంలో జెండా పండుగ కోసం శుభ్రం చేసి ముస్తాబు చేశారు. ఏర్పాట్లను సంబంధిత అధికారులు పర్యవేక్షించారు.

హర్టెక్స్ పరిశ్రమ కార్మికులకు చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

బొల్లారం పారిశ్రామి కవాడలోని హర్టెక్స్ రబ్బరు పరిశ్రమ యాజమాన్యం కార్మికులకు కనీస వేతనా లను ఇవ్వడం లేదం టూ రాష్ట్ర కార్మిక నాయకులు రాములు నాయక్ (మాజీ ఎమ్మెల్సీ), వి.వరప్రసాద్ రెడ్డి జాయింట్ లేబర్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన జాయింట్ లేబర్ కమిషనర్ చతుర్వేది, రవీందర్‌రెడ్డి యాజమాన్యంతో మాట్లాడి కార్మికులకు న్యాయం చేశారు. గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని పరిశ్రమకు చెందిన 40 మంది కార్మికులకు రూ.9 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్మికులకు సంబంధించిన లేబర్ కమిషనర్'కు ఇతర అధికారులకు కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.ఎస్ కార్మిక నాయకులు రియాజ్, హర్టెక్స్ కంపెనీ కార్మిక యూనియన్ నాయకులు లఖన్ సింగ్, ఉద్యానంద్, ఉమాకాంత్, సునీల్ సింగ్, జితేందేర్ యాదవ్, సతీష్ సింగ్, ధర్మేందర్ యాదవ్, శ్రీరామ్ తివారీ, అఖిలపక్ష నాయకులు, కార్మికులు, మున్సిపల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూమి కోసం కలెక్టర్‌కు విజ్ఞప్తి



నవతెలంగాణ జిన్నారం

జిన్నారం మండలం శివానగర్ గ్రామానికి భూమి కేటాయించాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ బృందం గురువారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గతంలో భూమి కేటాయించడానికి సంబంధించిన అంశాలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ విలేకరులతో మాట్లాడుతూ జిన్నారం మండలం శివనగర్ గ్రామానికి చెందిన రైతులు గతంలో 130 ఎకరాల భూమిని టీఎస్ ఐపాస్ కు ఇచ్చారన్నారు. ఈ క్రమంలోనే అందులో ఎనిమిది ఎకరాల భూమిని గ్రామ అవసరాలకు చుయించారన్నారు. మరో రెండు ఎకరాలు భూమిని కేటాయించి గ్రామ పంచాయతీ పేరున రిజిస్ట్రేషన్ చేయించాలని కోరుతూ కలెక్టర్ వల్లూరు క్రాంతి ని విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించారని సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఈ కార్యక్రమంలో శివనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రేఖ కృష్ణ, ఎంపీటీసీ బత్తుల సంతోష మహేష్, ఇంతియాజ్,సర్వర్ వాలా బాబా బృందం పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన



నవతెలంగాణ-మునిపల్లి

జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రమైన మునిపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి గ్రామపంచాయతీ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో హరి నందన్ రావు, ఉప తహసిల్దార్ కృపనందం, ఎంఈఓ దశరథ్, ఆర్ ఐ రవీందర్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉత్తమ డీఎంహెచ్ఓగా డాక్టర్ చందునాయక్



నవతెలంగాణ-మెదక్

ఉత్తమ జిల్లా వైద్యాధికారి (డిఎంహెచ్ఓ)గా డాక్టర్ చందు నాయక్ ఎంపికయ్యారు. గురువారం హైదరాబాద్‌లోని బేగంపేటలో జరిగిన 2022-23 సంవత్సరం హెల్త్ రివ్యూ సందర్భంగా మెదక్ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు నాయక్‌కు హెల్త్ సెక్రెటరీ డాక్టర్ క్రిస్టినా జెడ్ చొంగ్తు, హెల్త్ కమిషనర్ ఆర్వి కర్ణన్‌ల చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. మెటర్నల్ హెల్త్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు, చైల్డ్ హెల్త్, ఇమ్యూనైజేషన్‌లో 11వ ర్యాంకు, ఎనిమియా ముక్తా భారత్‌లో 26వ ర్యాంకు, టీబి లో ఫస్ట్ ర్యాంకు, తెలంగాణ డయాగ్నస్టిక్‌లో 2వ ర్యాంకు, ఎన్సిడిలో ఫస్ట్ ర్యాంకు సాధించినందుకు గాను బెస్ట్ డిఎంహెచ్ఓ అవార్డు లభించింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ చందు నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, వైద్యాధికారులు, సిబ్బంది సహకారంతో ఈ అవార్డు లభించిందన్నారు. అవార్డు తనకు మరింత బాధ్యత పెంచిందన్నారు. భవిష్యత్‌లో మెదక్ జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. అవార్డు పట్ల జిల్లాలోని వైద్యాధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

బీవీఆర్ఐటి కళాశాలకు జిల్లాస్థాయి ప్రశంసాపత్రం



నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీ రాజు ఇంజనీరింగ్ కళాశాలకు జిల్లాస్థాయిలో ప్రశంసాపత్రం లభించింది. ఈ ప్రశంసాపత్రాన్ని గురువారం బీవీ రాజు ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దూబేకు మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దూబే మాట్లాడుతూ కళాశాలలోని ఎలక్ట్రోల్ లిటరరీ క్లబ్ జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఈ క్లబ్ ద్వారా కళాశాలలో ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలను ఎప్పటికప్పుడు విద్యార్థులకు అవగాహన పరుస్తున్నందున ఈ ప్రశంసా పత్రం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ రాజు, ప్రమోద్ కుమార్, ఏవో శ్రీకాంత్ ఉన్నారు.

అంగరంగ వైభవంగా జాతర ఉత్సవాలు



నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలోని శ్రీ కేతకి భ్రమరాంబిక మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం గురుపూజ, గోపూజ, గణపతి పూజ, దేవతా ఆహ్వానం, రుద్ర యాగం, సామూహిక సత్యనారాయణ వ్రతం వంటి పూజా కార్యక్రమాలను వేద పండితులు హరిప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాల సందర్భంగా శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి హాజరై మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్, శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తాలు మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలకు హాజరై మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ నిర్మాణ దాత వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్‌లు శాలువాతో సన్మానం చేశారు. సాయంత్రం బండ్ల ఊరేగింపు కన్నుల పండగగా జరిగింది.

చిత్రలేఖన పోటీలో మనోహరాబాద్‌కు రెండవ స్థానం



నవతెలంగాణ-మనోహరాబాద్

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయిలో జరిగిన చిత్రలేఖన పోటీలో మనోహరాబాద్ జెడ్పీ ఉన్నత పాఠశాల రెండవ స్థానాన్ని సాధించింది. ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మెదక్‌లో చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. కాగా మనోహరాబాద్ మండలం కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి చదువుతున్న అరీబా ఖనం జిల్లా స్థాయిలో చిత్రలేఖన పోటీలో రెండవ స్థానాన్ని సాధించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా విద్యార్థిని అరీబాఖనంకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పాఠశాల చిత్రలేఖన ఉపాధ్యాయుడు బ్రహ్మచారి, ప్రధానోపాధ్యాయురాలు రెహాన సుల్తానా విద్యార్థినిని అభినందించారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు అభినందనీయం

- ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి



నవ తెలంగాణ-నర్సాపూర్

ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. శివంపేట మండల పరిధిలోని మల్లు పల్లి గ్రామంలో జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా సొంత నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును గురువారం ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సునీత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా సొంత నిధులతో సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. అందుకు వారు జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తను అభినందించారు. ఎంతోమంది వద్ద డబ్బులు ఉంటాయి కానీ సహాయం చేసే గుణం కొంతమందికే ఉంటుందన్నారు. అటువంటి వారిలో మహేష్ గుప్తా ఒకరని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, మల్లు పల్లి సర్పంచ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, నాయకులు గొర్రె వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పిట్ల సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ యూత్ విభాగం అధ్యక్షులు పవన్ గుప్తా, శివంపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మగ్దుంపూర్ సర్పంచ్ సోమ అశోక్ తదితరులు ఉన్నారు.

ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



నవ తెలంగాణ-నిజాంపేట

ప్రజలకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు ఎమ్మెల్యే రోహిత్ రావు తెలిపారు. కులమతాలకతీతంగా రాజ్యాంగం రాయడం జరిగిందన్నారు. ఆయన రచించిన రాజ్యాంగాన్ని దేశం అనుసరిస్తుందన్నారు. దేశంలో పరిపాలన రాజ్యాంగం ప్రకారమే నడుస్తుందన్నారు

మద్యం సేవించి వాహనాలు నడపరాదు



నవతెలంగాణ-చేగుంట

మద్యం సేవించి వాహనాలు నడపరాదని మెదక్ జిల్లా రవాణా శాఖ అధికారి రీఛార్డ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా రోడ్డుపై గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, ముందుగా బయలుదేరి క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, హెల్మెట్ ధరించి సురక్షిత ప్రాంతానికి చేరుకోవాలన్నారు. హెల్మెట్ ధరించడం మీ కుటుంబంపై మీ ప్రేమకు చిహ్నమన్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను పాటిద్దాం, ప్రమాదాలను తగ్గిద్దామన్నారు. యువకులు ప్రతి ఒక్కరు ఈ నియమ నిబంధనలు పాటించాలని, మరొకరికి ఆదర్శంగా నిలవాలన్నారు. అలాగే యువకులకు సరైన సూచన సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హరీష్ గౌడ్, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శిక్షణ శిబిరానికి తరలిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-పుల్కల్

హైదరాబాద్‌లో గురువారం నిర్వహించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ బూత్ లెవెల్ కన్వీనర్ల శిక్షణా శిబిరానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.

డిజిటల్ నిరుద్యోగ సర్వే



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నంద గోకుల్ గ్రామంలో గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మెదక్ సీఎస్‌సీ ఫీల్డ్ మేనేజర్ డిజిటల్ నిరుద్యోగ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ ఇండియాలో భాగంగా సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. 15 సంవత్సరాల పై బడిన వారు డిజిటల్ ఇండియాలో భాగంగా వివరాలు డిజిటలైజ్ చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాల విషయంలో ప్రతి ఒక్కరి వివరాలు ఆన్లైన్‌లో పొందుపరచడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఎవరు ఎంత వరకు చదువుకున్నారనే దానిపై ఆన్లైన్ డిజిటల్ సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. మెదక్ సిఎస్‌సి ఫీల్డ్ మేనేజర్ శ్రీకాంత్, గ్రామ యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో గాయపడ్డ దీప్తి స్కూల్ డ్రైవర్



నవతెలంగాణ-చేగుంట : చేగుంట పట్టణ కేంద్రం మెదక్ రోడ్‌లో ఉన్న సంతోష్ కిరణ షాపు వద్ద వీధి కుక్కలు దీప్తి విద్యాలయం గల్లిలో స్కూల్ బస్ డ్రైవర్ నరసింహులుపై దాడి చేసి గాయపరిచాయి, స్కూల్ నుంచి పిల్లలు బయటకు వచ్చే సమయం ఉండడంతో నరసింహులు దీప్తి పాఠశాల బస్సు వద్దకు వెళుతుండగా గల్లీలో వీధి కుక్కలు దాడి చేశాయి. కుక్కల దాడిలో గాయపడిన నరసింహులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స చేయించుకున్నారు. ఇదిలాఉంటే దీప్తి విద్యాలయ యాజమాన్యం అదే సంస్థలో పనిచేస్తున్న డ్రైవర్‌ను నరసింహులను పట్టించుకోకపోవడం విడ్డూరమని పలువురు విస్మయం వ్యక్తం చేశారు.

ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

- బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది
- ఓటరు నమోదులో బీఎల్‌ఓల సేవలు బేష్
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా





నవతెలంగాణ-మెదక్

భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు సామాన్యులకు వజ్రాయుధం లాంటిదని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మెదక్ పోస్ట్ ఆఫీసు నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు ముఖ్యఅతిధులుగా హాజరై ఓటరు చైతన్య రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఓటు ప్రతిజ్ఞను చేయించారు. జిల్లాలో వివిధ కళాశాలలో స్వీప్ కార్యక్రమాలపై నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస, చిత్ర లేఖనం పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేసి, నూతన ఓటర్లకు ఎపిక్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, అభివృద్ధితో కూడిన సుస్థిర ప్రజాస్వామ్యాన్ని ఒక్క ఓటుతోనే సాధించుకోగలమన్నారు. అలాంటి ఓటింగ్ డేను పండుగలా నిర్వహించుకోవాలన్నారు. 2011 జనవరి 25న ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటైన సందర్భంగా ప్రతి ఏటా జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహిస్తారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశారని, దేశ అభివృద్ధిని ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల చేత, ప్రజల కొరకు పరిపాలనను నడిపే వ్యక్తిని చట్టబద్ధంగా ఓటు హక్కు ద్వారా ఎన్నుకోవడంలో ముందుండాలన్నారు. ఓటు నైతిక విలువలతో కూడినదని, దానిని ప్రలోభాలకు, స్వలాభాల కొరకు వినియోగించకూడదన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా స్వీప్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్‌ల కొరకు హెూం ఓటింగ్ విదానాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించామన్నారు. కొన్ని చోట్ల ఓటర్లలో చైతన్యం కొరకు, వికలాంగులు తమకు కల్పించిన హెూమ్ హెూటింగ్ ను సద్వినియోగం చేసుకోకుండా స్వయంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయడానికే ఆసక్తి చూపారన్నారు. ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎన్నికలు ఏ విధంగా నిర్వహించాలో భారత ఎన్నికల కమిషన్ మార్గనిర్దేశం చేస్తుండడం గొప్ప విషయమన్నారు. 16 దేశాలలో అక్కడ ఎన్నికల నిర్వహణపైన భారత ప్రజాస్వామ్యం దిశానిర్దేశం చేయడం గర్వకారణమన్నారు. ఇంతటి ఘనత గల భారతదేశంలో ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఓటర్లను కోరారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు (రెవెన్యూ) మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఓటింగ్‌లో ముందు వరసలో వుంటున్నారని, పట్టణ ప్రాంతాలవారు, విద్యావంతులు ఓటుకు దూరంగా వుంటున్నారని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టరు రమేష్ మాట్లాడుతూ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవడానికి ప్రభుత్వం తరపున అన్ని సౌకర్యాలను కల్పించామన్నారు. నర్సాపూర్ మండలం, చిప్పలకుర్తి గ్రామం కెజివిబి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నుక్కడ్ నాటకానికి రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి రావడం, గవర్నర్ చేతులమీదుగా బహుమతిని అందుకోవడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపుఎస్పీ మహేందర్, మెదక్ ఆర్డిఓ అంబదాస్ రాజేశ్వర్, జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ హర్దీప్ సింగ్, వివిధ కళాశాలల ప్రిన్స్ పాల్స్, బిఎల్ఓ సూపెర్వైజర్లు, బిఎల్ఓలు విద్యార్థులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం











నవతెలంగాణ-మనోహరాబాద్

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో రెవెన్యూ ఆధ్వర్యంలో బారీ ర్యాలీలు, ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా తూప్రాన్ తహశీల్దార్ విజయలక్ష్మి, మనోహరాబాద్ తహశీల్దార్ చంద్రశేఖం రెడ్డిలు మాట్లాడుతూ ఓటు ఒక ఆయుధంలాంటిదని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన యువకులు విధిగా ఓటు హక్కును పొందాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయాల వద్ద పాఠశాలల విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఓటు హక్కుపై విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సీనియర్ సిటీజన్‌లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్‌లు కౌశిక, ప్రభుదాస్, ఆర్ఐలు నాగరాజు, ధీక్షిత్, సంపత్, ధరణి ఆపరేటర్‌లు జగన్, సుమంత్, ప్రభాకర్, రమ్య, సుమలతల, పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు అంగన్‌వాడి టీచర్లు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలో తహసీల్దార్ గ్రేసీ బాయి ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని ఆమె పేర్కొన్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల బాలికల ఉన్నత పాఠశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శరణప్ప పీజీ హెచ్ఎంలు వెంకటేశం రాజేశ్వర్ ఉపాధ్యాయులు సత్య కుమార్ సుధీర్ రవి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మెదక్ టౌన్

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్ ఆధ్వర్యంలో ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రపాల్ మాట్లాడుతూ ఓటు అమూల్యమైనదని, ఓటు ప్రజాస్వామ్య వ్యవస్థకు ఊపిరి లాంటిదన్నారు. ఓటు హక్కును వినియోగించుకుందాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు అకిరెడ్డి కృష్ణారెడ్డి, వంజరి జయరాజ్, కో ఆప్షన్ మెంబెర్ ఒమర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, నాయకులు అంజద్, లింగారెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో గురువారం ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వంచారు. తహసీల్దార్ తులసి రామ్, మాసాయిపేట తహసీల్దార్ జ్ఞాన జ్యోతిలు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలంటూ నినాదాలు చేశారు. వెల్దుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాసాయిపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఓటు హక్కు ప్రతిజ్ఞను చదివి వినిపించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌లు మాట్లాడుతూ ఎలాంటి ప్రలోభాలకు లోబడకుండా మంచి నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు అనధికారులు విద్యార్థులు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ- చేగుంట

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో చేగుంట రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఓటర్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తహసీల్దార్ గీయస్ ఉన్నిసా బేగం మాట్లాడుతూ ఎక్కువ మంది యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు, ప్రతి సంవత్సరం జనవరి 25న "జాతీయ ఓటర్ల దినోత్సవం"గా నిర్వహించుకుంటామన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ఓటర్లు నిజాయితీగా నిష్పక్షపాతంగా వేసినప్పుడే మంచి నాయకుడు ఎన్నిక అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, రెవెన్యూ అధికారులు నర్సింగ్ యాదవ్, రవీందర్ రెడ్డి, భూమేష్, రాజేష్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చందాయిపేటలో..

చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో గురువారం స్థానిక సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ అధ్యక్షతన గ్రామసభ, జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతిజ్ఞ చేసి గ్రామస్తులకు ఓటు విలువ గురించి తెలియజేశారు. అలాగే గ్రామ సభ నిర్వహించి గ్రామంలోని సమస్యలను, జిపిడిపి ప్లాన్ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంతోష్ కుమార్, సెక్రెటరీ కృష్ణ, జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం కృష్ణ, ఎంపీపీఎస్ స్కూల్ హెచ్ఎం ఊర్మిళ, ఏఎన్ఎం నవనీత, ఆశవర్కర్లు, అంగన్వాడి టీచర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగం కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు



నవతెలంగాణ-నర్సాపూర్

రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంలోని సుమారు 25 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నా ప్రభుత్వాలు వారిని పట్టించుకోవడం లేదని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు అన్నారు. రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని నర్సాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో గురువారం ఆర్డీఓ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులను పట్టించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఎద్దైనా ప్రమాదం జరిగితే బీమా సౌకరం కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో కార్మికులందరికీ జీవిత బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత 106 (1)(2)ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎం.వి యాక్ట్ 2019 చట్టం మూలంగా అనేక మంది కార్మికులు తప్పులేకున్నా యాక్సిడెంట్స్ జరిగిన చోటనే ఉండాలంటే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తుచేశారు. కేరళ తరహాలో కార్మికులకు ఆన్‌లైన్ అప్ తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నర్సగౌడ్, ఆంజనేయులు గౌడ్, కుమార్, వెంకట్ చారి, నరేష్ గౌడ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

- కుక్కునూరు గ్రామంలో పంచాయతీ భవనం ప్రారంభోత్సవం
- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఉన్న గ్రామాల అభివృద్ధికి అందరు సహకారంతో అభివృద్ధి చేస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మండల పరిధిలో కుకునూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని జెడ్పి చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్ స్థానిక సర్పంచ్ ప్రీతి మహేందర్ రెడ్డి లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అందరు సహకారంతో పార్టీలకతీతంగా గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. గ్రామపంచాయతీ భవనం లేని చోట భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అంతకుముందు నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్ చందర్ ఎంపిటిసి ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి



నవతెలంగాణ-మనోహరాబాద్

గ్రామాలలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని సర్పంచ్‌లు గ్రామ సభలలో తెలిపారు. మనోహరాబాద్ మండలంలో గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్‌ల ఆద్వర్యంలో గ్రామ సభలను నిర్వహించారు. మనోహరాబాద్ గ్రామ పంచాయితీలో సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యదర్శి రూపాగౌడ్ గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పూర్తి కాని డ్రైనేజి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే మండలంలోని కాళ్ళాకల్‌లో సర్పంచ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కార్యదర్శి రాజు గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యుత్ సమస్య చాలా ఉందని గ్రామ సభకు విద్యుత్ శాఖ ఏఈ రాకపోవడంతో రావాలంటూ గ్రామ ప్రజలు పట్టుబట్టారు. అనంతరం వచ్చిన విద్యుత్ ఏఈ ప్రజలకు సమాధానాలు తెలిపారు. అలాగే గ్రామంలో మిగిలి ఉన్న పనులను పూర్తి చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నందిగామలో గ్రామసభ



నవతెలంగాణ- నిజాంపేట

మండల పరిధిలోని నందిగామ గ్రామంలో గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ అభివృద్ధిపై గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లద్ధ ప్రీతి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. నేషనల్ పంచాయతీ అవార్డుల్లో నందిగామ గ్రామపంచాయతీ వాటర్ సఫిషియెంట్, సెల్ఫ్ సఫీషియెంట్ తదితర 9 థీమ్‌లను ఎంపిక చేయడం జరిగింది. జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మహమ్మద్ హుస్సేన్, ఉప సర్పంచ్ గెల్లు రాజం, ఎంపీటీసీ లద్ధ సురేష్, గ్రామ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కొమురవెల్లి మల్లన్న హుండీ ఆదాయం రూ.1.39 కోట్లు

- రికార్డ్ స్థాయిలో హుండీ ఆదాయం




నవతెలంగాణ-కొమురవెల్లి : కొమురవెల్లి మల్లన్న ఆలయంలో గురువారం హుండీల లెక్కింపు ఆలయ ఈవో బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. 45 రోజులకు రూ 1,39,77,230ల నగదు, 68 గ్రాముల మిశ్రమ బంగారం, 14.800 గ్రాముల మిశ్రమ వెండి, 25 క్వింటాళ్ల బియ్యం, 15 విదేశీ నోట్లు వచ్చినట్లు ఆలయ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ శ్రీనివాస్, ఆలయ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఆలయ కమిటీ సభ్యులు, శివ రామకృష్ణ సేవ సమితి సభ్యులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి



నవ తెలంగాణ-నిజాంపేట : గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన ఆముద రవి (48) గురువారం భోజనం చేస్తున్న సమయంలోనే గుండెపోటు వచ్చినట్లు కుటుంబీకులు తెలిపారు. రవికి భార్య ముగ్గురు కూతుళ్ల ఉన్నారు.

ఇండియన్ యూనిటీ చిత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ-సిద్దిపేట

గణతంత్ర దినోత్సవ జెండా పండుగను పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీ సిద్దిపేటలో గురువారం ఇండియన్ యూనిటీ, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చిత్రాలను ప్రఖ్యాత అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. మువ్వన్నెల జెండా సంబురం భారతజాతి గుండెల్లో పదిలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, అందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, ఎండి రహీం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబీనారుస్తుం, మహ్మద్ సాధిక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతినెలా పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలి



నవతెలంగాణ- గజ్వేల్

ప్రతినెల పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు కోరారు. ఈ మేరకు గురువారం ఆర్డీవో కార్యాలయ సూపరింటెండెంట్ హరిఫాకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 30, 31వ తేదిలలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించి, జస్టిస్ పున్నయ్య సిఫారసు కమిషన్ ప్రకారం అమలు చేయాలని కోరారు. గ్రామాల్లో అందరూ కలిసిమెలిసి ఉండే విధంగా ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం









నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ అనంతరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీనియర్ సిటిజన్ ఓటర్లను, నూతన ఓటర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీ బోప్ప కనకమ్మ నాగయ్య, ఉప సర్పంచ్ ఎండి ఆరిఫ్, ఆర్ఐ రమేష్, పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ మేంబర్ ఎండి ఫసి అహ్మద్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దామెర మల్లేశం, మాజీ ఎంపీటీసీ బూరుగు నర్సింలు, మాజీ ఉప సర్పంచ్ నీల బాలకృష్ణ, నాయకులు రాచకొండ సాయిలు, లక్క పెల్లి సత్యనారాయణ, అంగన్వాడి టీచర్లు భాగ్యమ్మ, యాకమ్మ, దుర్గలత, మౌనిక, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-కోహెడ

18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో పాటు ఓటును తప్పక వినియోగించుకోవాలని ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ అన్నారు. గురువారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు అధికారులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ తిప్పారపు జ్యోతి శ్రీకాంత్, ఎంపీటీసీ ఖమ్మం స్వరూప వెంకటేశం, తహశీల్దార్ సురేఖ, ఎంపీడీవో మధుసూదన్, డీటీ రాజిరెడ్డి, ఎంపీవో సురేష్, కార్యదర్శి దెవేందర్‌రావు, హెచ్ఎం మహమ్మూద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. నంగునూరులో తహశీల్దార్ ఆర్.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి వివేకానంద సర్కిల్ వద్ద ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మాజీ, తాజా ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు దేవులపల్లి యాదగిరి, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి.రవీంద్ర రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లింగం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరు దొడ్డి

ఓటు హక్కు వజ్రాయుధంతో సమానమని తహసీల్దార్ గోవర్ధన్, ఎంపీడీవో రాజిరెడ్డిలు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవడంతో పాటు 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు సామాన్యుడికి వజ్రాయుధంలా ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు మేలు చేసే నాయకులను ఎన్నుకునే శక్తి ఓటు హక్కు ద్వారానే సాధ్యమన్నారు. అనంతరం గాంధీ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించి, ఎక్కువసార్లు ఓటు హక్కును వినియోగించుకున్న వృద్ధులను శాలువాతో సన్మానించారు. ఈ ర్యాలీలో డిప్యూటీ తహసీల్దార్ వీరేశం, ఉపాధ్యాయ బృందం, రెవెన్యూ అధికారులు రాజ్ కుమార్, కొండల్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

ప్రజాస్వామ్యానికి ప్రధానాస్త్రం ఓటు హక్కేనని..ప్రజాస్వామ్య పరిపాలనకు ప్రధానమైందని తహసిల్దార్ ఎర్రోళ్ల శ్యామ్ అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామస్తులకు తహసిల్దార్ శ్యామ్ ఓటు హక్కుపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. 18 ఎండ్లు నిండిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటర్‌గా నమోదు చేసుకోవాలని తహసిల్దార్ సూచించారు. అయా గ్రామాల పంచాయతీ పాలకవర్గం సభ్యులు,బీఎల్ఓలు, గ్రామస్తులు హజరయ్యారు.

మహిళలు ఉచిత శిక్షను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-మర్కుక్

గ్రామీణ ప్రాంత మహిళలు ఉచితంగా మగ్గం వర్క్ జర్రీ వర్క్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా డిఆర్డీవో జయదేవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అంగడిక్రిష్టాపూర్ గ్రామంలో యూనియన్ బ్యాంక్, గ్రామీణ శిక్షణ సంస్థ డిఆర్డీవో ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా మగ్గం వర్క్ శిక్షణ శిబిరాన్ని యూనియన్ బ్యాంక్ గ్రామీణ శిక్షణ సంస్థ డైరెక్టర్ రాజలింగం, ఏపీడి కౌసల్య దేవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరం 30 రోజులు కొనసాగుతుందని శిక్షణ కాలంలో వేతనంతో పాటు ఉచిత భోజనం సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీడి సతీష్ , డీపీఎం కర్ణాకర్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, సర్పంచ్ లక్ష్మీ రాములు గౌడ్, కార్యదర్శి నీలమ, డిఆర్‌వో సిబ్బంది నాగరాజు, మహిళలు తదితరులున్నారు.

హైదరాబాద్ తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-మద్దూరు

హైదరాబాద్‌లో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ శిక్షణ శిబిరానికి జనగామ డీసీసీ అధ్యక్షుడు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు. మద్దూరు, దూల్మిట్ట, జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, బెక్కల్ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్,ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా హైదరాబాద్ తరలి వెళ్లారు

బాధిత కుటుంబానికి అండగా ఉంటా



- ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మండలంలోని రిమ్మనగూడ గ్రామంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాలరాజు గౌడ్ మాతృమూర్తి సువర్ణ మృతి చెందారు. మృతురాలు సువర్ణ కుటుంబాన్ని ప్రతాప్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారు. ప్రతాప్ రెడ్డి వెంట మాజీ జెడ్పిటిసి బొల్లారం ఎల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మురళి, వార్డు మెంబర్ కృష్ణయ్య, నాచారం టెంపుల్ మాజీ డైరెక్టర్ భీమప్ప, మాజీ ఎంపీటీసీ రాజయ్య, ఎల్లం, నరసింహారావు, సన్నీ, దశరథ తదితరులు ఉన్నారు.

ప్రజలకు బలమైన ఆయుధం ఓటు



- తహశీల్దార్ చంద్రశేఖర్ రావు

నవతెలంగాణ-మర్కుక్

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఇచ్చిన బలమైన ఆయుధం ఓటు హక్కని తహశీల్దార్ చంద్రశేఖర్ రావు అన్నారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా మర్కుక్ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నుంచి యువతి యువకులు ఓటు హక్కుతో కలిగి ఉండాలని ఆ ఓటును మంచి పాలకులను ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ బాబ్ రేఖ, మల్లికార్జున్, ఆర్ఐ నర్సింలు, కార్యాలయ సిబ్బంది గ్రామస్తులు తదితరులున్నారు.

రైతులు మోగిపురుగును నివారించుకోవాలి



నవతెలంగాణ-నంగునూరు

మోగి పురుగు పట్ల జాగ్రత్తలు వహించాలని వ్యవసాయ విస్తరణ అధికారి సాయి వర్మ సూచించారు. గురువారం మండల కేంద్రంలో పంటపొలాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోగి పురుగు యాసంగి పంటపై ఎక్కువగా ఆశిస్తుందని తెలిపారు. రైతు సోదరులు నాటిన 10-15 రోజుల మధ్యలో హైడ్రా క్లోరైడ్ గుళికలు ఎకరానికి 4 కిలోలు వేసుకోవాలని పేర్కొన్నారు. వరి పంట సాగు చేసుకున్న రైతులు ఆందోళన చెందకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. రైతు కొలిపాక బాలయ్య పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించాలి





నవతెలంగాణ-గజ్వేల్

ప్రతి విద్యార్థిని క్రీడల్లో రాణించాలని బయ్యారం గ్రామ సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం బయ్యారం గ్రామంలో గ్రామస్థాయి వాలీబాల్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలంగాణ ప్రభుత్వం క్రీడలను ఎంతో ప్రోత్సహించిందని ఆయన గుర్తు చేశారు. గజ్వేల్ మండలంలో క్రీడా విలేజిని నిర్మించేందుకు 25 ఎకరాల భూమిని కూడా కేటాయించిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కృషితో బయ్యారం గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. గణతంత్ర దినోత్సవం దృష్టిలో పెట్టుకొని బయ్యారం గ్రామంలో వాలీబాల్ క్రీడలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. క్రీడల్లో రాణించిన వారికి అనేక ఉద్యోగాలు లభిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరేష్, పార్టీ నాయకులు మోహన్ బాబు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత అందరి బాధ్యత

- ఇంచార్జ్ డిటీఓ లక్ష్మణ్
- లైసెన్స్ లేకుండా వాహనాలను నడపవద్దు



నవతెలంగాణ-సిద్దిపేట

రోడ్డు భద్రత అందరి బాధ్యత అని జిల్లా ఇన్చార్జ్ రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ అన్నారు. జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం కార్యాలయ ఆవరణలో వాహనదారులకు రోడ్డు భద్రతా నియమావళిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, చట్టరీత్యా నేరమన్నారు. వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు పెట్టుకొని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఏర్పాటు చేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు, సలహాలు పాటిస్తూ సేఫ్టీగా డ్రైవింగ్ చేసి, క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడిపి కోరి ప్రమాదాల బారిన పడవద్దని సూచించారు. అంతకుముందు విధి నిర్వహణలో డ్రైవర్‌కు గుండెపోటు వస్తే సిపిఆర్ చేసి ఏ విధంగా రక్షించాలో వైద్య సిబ్బంది వాహదారులకు కళ్ళకు కట్టినట్టు చేసి చూపించారు. కార్యక్రమంలో ఎంవిఐ కవిత, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్‌లోని నాలుగు దేవాలయాల్లో చోరీ

- హుండీ డబ్బులు వెండి ఆభరణాలు అపహరణ



నవతెలంగాణ-మర్కుక్

ఒకే రోజు నాలుగు దేవాలయాల్లో గుర్తు తెలియని దుండగులు హుండీ డబ్బులు, వెండి ఆభరణాలు చోరీకి పాల్పడిన సంఘటన బుధవారం రాత్రి మండల కేంద్రమైన మర్కుక్‌లో చోటు చేసుకుంది. మర్కుక్ ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని మహంకాళి, పెద్దమ్మ, ఎల్లమ్మ, ముత్యాలమ్మ దేవాలయాలలో తాళం పగలగొట్టి అందులో ఉన్న హుండీ, సీసీ కెమెరాలు డివిఆర్‌లను, చిన్న వెండి తొట్టెలను, హుండీ డబ్బులను, బంగారు మంగళ సూత్రాన్ని ఎత్తుకెళ్లారు. అదేవిధంగా ముత్యాలమ్మ గుడి తాళాలను పగలగొట్టారు వస్తువులను దొంగిలించారు. గ్రామానికి చెందిన మొర్సు రాంరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, గ్రామస్తులు తదితరులున్నారు.

ఇండియా మిషన్ స్థిరాస్తులను అమ్మినా.. కొన్నా సహించేది లేదు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల కేంద్రంలో ఉన్న మిషన్ కాంపౌండ్ స్థలాన్ని గోపిజోనా, అగ్రిప్పా అనే వ్యక్తులు అక్రమంగా నకిలీ పత్రాలు సృష్టించి అమ్ముతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని ఇంటర్ నేషనల్ మిషన్స్ ఇండియా, ఫేల్లో షిప్ అఫ్ ఇవంజలికల్ చర్చస్ ప్రతినిధులు తెలిపారు. చేర్యాల మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సుమారు 90 సంవత్సరాల క్రితం ఏర్పడి ఈ ప్రాంత ప్రజలకు ఎంతోమందికి వైద్యం, విద్యను అందిస్తూ ఆధ్యాత్మికంగా విలసిల్లుతూ చుట్టుప్రక్కల గ్రామాలకు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా ఉందని, ఈ స్థలాన్ని ఎవరు కూడా అమ్మడానికి కొనడానికి వీలులేదని తెలిపారు. సమావేశంలో రెవ శామ్యూల్, రెవ యం. ఇస్సాకు, టి. డేవిడ్, టీ. ప్రణబ్ కుమార్, జాషువా, జీవరత్నం, పౌల్, కే. జాన్సన్ బాబు, ప్రభాకర్, ప్రసాద్ కుమార్, శీను, దేవదాస్, యాకోబు, క్రిస్టఫర్, దినకర్, రాజు, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

యోగా పోటీలకు విద్యార్థునుల ఎంపిక



నవతెలంగాణ-గజ్వేల్

ఖేల్ ఇండియా సౌత్ జోన్ జాతీయ యోగ పోటీలకు గజ్వేల్ పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థినీలు ఎంపికైనట్లు పీఈటీ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మల్లన్న సాగర్ కాలనికి చెందిన ఎం.అంకిత, ఎన్ వైష్ణవులు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఖేల్ ఇండియా సౌత్ జోన్ జాతీయ యోగా పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఈ నెల 27, 28 తేదీల్లో తమిళనాడులో నిర్వహించే యోగా పోటీల్లో ఇరువురు విద్యార్థినీలు పాల్గొంటారని ఆయన తెలిపారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియామకం



నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మానకొండూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా శానగొండ శరత్ కుమార్ నియామకమయ్యారు. గురువారం కరీం నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు శరత్ కుమార్‌కు నియామకపత్రం అందజేశారు. తమ నియామాకానికి సహకరించిన నియోజకవర్గ ఉద్యమ కారులకు శరత్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

అమీర్ అలీ ఖాన్‌ను కలసిన వహీద్ ఖాన్



నవతెలంగాణ-సిద్దిపేట

నూతనంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించబడిన సియాసత్ ఎడిటర్ అమీర్ అలీ ఖాన్ ను హైద్రాబాద్‌లో కలసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు కాంగ్రెస్ నాయకులు వహీద్ ఖాన్ తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి చేసిన కృషికి నిదర్శనమన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కృత్షతలు తెలిపారు.

ఉద్యమకారులకు కాంగ్రెస్ పెద్దపీట



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేసిందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ అన్నారు. గురువారం గవర్నర్ కోటలో తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోదండరాం, మీర్ అమీర్ అలీ ఖాన్‌కు అవకాశం దక్కడం గొప్ప విషయమన్నారు. గత ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు సరైన గౌరవం దక్కలేదని, కుటుంబ పాలన సాగించినట్లు ఆయన విమర్శించారు. ఓడిపోయిన తర్వాత కేసీఆర్ కుటుంబం తెలంగాణ నినాదాలు మరోసారి తెరపైకి తీసుకురావడం సిగ్గుచేటన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ మూల స్తంభమైన పత్రిక రంగంలో ఎన్నో సేవలు అందించిన మీర్ అమీర్ అలీని ఎంపిక చేయడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ఒక తాటిపైకి తీసుకొచ్చి రాష్ట్ర సాధనలో భాగస్వామ్యమైన ప్రొఫెసర్ కోదండరామ్‌కు ఎమ్మెల్సీ పదవి దక్కడం శుభసూచకమన్నారు. తెలంగాణ గవర్నర్ కోటా కింద ఇద్దరికీ ఎమ్మెల్సీ పదవులు కేటాయించడం పట్ల ఆయన ధన్యవాదాలు తెలిపారు.

దేశభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు



నవతెలంగాణ-గజ్వేల్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా 33 వేల నాణాలతో మువ్వన్నెల జెండాను చిత్రించి రామకోటి రామరాజు దేశభక్తిని చాటుకున్నారు. మూడు రోజులపాటు శ్రమించి పది అడుగుల పొడవు, 8 అడుగుల వెడల్పుతో చిత్రీకరించారు. పట్టణానికి చెందిన రామకోటి భక్త సమాజం వ్యవస్థాపకులు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతూ, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత పథకాలు అందుకున్నారు.

జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు సురహర్షిని ఎంపిక



నవతెలంగాణ-కోహెడ: మండలంలోని తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన 8వ తరగతి విద్యార్థిని సురహర్షిని జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు సాంబరాజు పద్మ తెలిపారు. ఇటీవల వరంగల్‌లో జరిగిన 67వ రాష్ట్రస్థాయి బేస్‌బాల్ అండర్ 14 పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. అలాగే సర్పంచ్ పాము నాగేశ్వరి శ్రీకాంత్ విద్యార్థినిని అభినందించారు. ఆటలలో మంచి ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ రాజ్‌కుమార్, ఎంపీటీసీ శేఖర్, బత్తిని సంపత్, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీగా కోదండరామ్ ఎంపిక పట్ల హర్షం



నవతెలంగాణ-గజ్వేల్: గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య ప్రొఫెసర్ కోదండ రామ్‌ను ఎంపిక చేసినందుకు తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి హర్షం వ్యక్తం చేశారు. గురువారం ప్రొఫెసర్ కోదండరాంను కలిసి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ముందుండి నడిపించిన రథసారథి తెలంగాణ నీళ్లు నిధులు నియామకాల కోసం తెలంగాణ వచ్చేదాకా పోరాటం చేసినట్లు ఆయన గుర్తు చేశారు. తెలంగాణ తేవడానికి కృషి చేసిన ప్రొఫెసర్ కోదండరాంకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఇచ్చినందుకు గవర్నర్ తమిళసై సుందర రాజన్‌కు, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇందూర్‌లో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలల్లో గురువారం ఎంబీఏ డిపార్ట్మెంట్ ఫ్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాలలో మొదటి సంవత్సరంలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలుకుతూ పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆటపాటలతో ఆనందంగా గడిపారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలని కోరారు. పాల్గొన్నవారు డాక్టర్ వీపీ రాజు ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్, రహీం సుల్తానా డాక్టర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, త్రివేణి, రాజేష్, అరుణ్ కుమార్, జహంగీర్, బొడ్డు రఘు, ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి అధిష్ఠానం దృష్టి

- మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి గ్రామస్థాయి నుంచి దృష్టి పెట్టిందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లో జరిగే బూత్ కమిటీ కన్వీనర్ల సమావేశానికి గజ్వేల్ నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు బూత్ కమిటీ స్థాయిలో సమావేశాలు ఎంతో దోహదపడతాయన్నారు. నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల నుంచి కార్యకర్తలను నాయకులను తరలించామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఇప్పటికే రెండిటిని అమలు చేసిందని మిగతా వాటిని అమలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు తయారవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లారెడ్డి, ఇక్బాల్, రాజు, నక్క రాములు, నాయిని తిరుపతి, మామిడి కృష్ణ, పూజారి శ్రావణ్, గుండు లక్ష్మణ్, శివులు, బాబా, భాస్కర్, రాజు గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నవ యువ ఓటర్ల సమ్మేళనం



నవతెలంగాణ-గజ్వేల్

నవయువ ఓటర్ల సమ్మేళనంను గురువారం బీజేవైఎం నేతృతంలో గజ్వేల్ పట్టణంలో నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సందేశాన్ని, సూచనలను నవ యువ ఓటర్స్‌కు తెరపై చూపించారు. అభివృద్ధి విషయంలో యువత భాగస్వామ్యం కావాలని అవగాహన కల్పించినట్లు బీజేవైఎం నాయకులు మనోహర్ యాదవ్ తెలిపారు.

జోరుగా వరినాట్లు

వ్యవసాయ పనుల్లో రైతులు బిజీ

నవతెలంగాణ-పుల్కల్



పుల్కల్ మండలంలో రబీ సీజన్ పనులు జోరుగా సాగుతున్నాయి. ఇక్కడి రైతులు పెద్ద ఎత్తున వరి సాగు చేస్తారు. మంజీరా నది, సింగూరు ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా వ్యవసాయానికి నీరు వదలడంతో రైతులు అధిక శాతం వ్యవసాయంపైనే ఆధారపడి వరి నాట్లను ముమ్మరం చేశారు. ఏ గ్రామంలో చూసినా వరినాట్లు వేయడంలో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీగా ఉన్నారు. మండలంలో ఎక్కడ చూసినా ఏ గ్రామంలో చూసినా వరి నాట్లే ఎక్కువగా కనిపిస్తున్నాయి. గ్రామాల్లో కూలీలు దొరకక ఇతర ప్రాంతాలైన బీహార్, చత్తీస్గడ్, మధ్యప్రదేశ్ ఇతర రాష్ట్రాల నుంచి రావడంతో వరినాట్లు వేయడం సులభంగా మారిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బూత్ లెవల్ ఏజెంట్స్ సమావేశానికి తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్స్ సమావేశానికి కాంగ్రెస్ నాయకులు గురువారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ ఎల్‌బీస్టేడియంలో జరుగనున్న బూత్ లెవల్ కన్వీనర్ శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా ఏ ఐ సి సి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, విశిష్ట అతిథిగా తెలంగాణా రాష్ట్ర ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మల యాదగిరి, అంజిరెడ్డి, నాయిని నర్సింహారెడ్డి, కలీమ్ ఉద్దీన్, రాజనరేందర్, రాజబహదూర్, మల్లారెడ్డి, గారిపల్లి రాములు, పుల్లూర్ కనకయ్య, మున్నా, శ్రీనివాస్, తుమ్మల మల్లేశం, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి పునాది ఓటు

- జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్

నవతెలంగాణ- సిద్దిపేట

ప్రజాస్వామ్యానికి పునాది ఓటు అని, మహిళలు, పురుషులు, ధనికులు, పేదవారు అనే తేడా లేకుండా ఓటు విలువ సమానంగా ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. 14వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండ భూదేవి గార్డెన్స్‌లో రెవెన్యూ శాఖ జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఓటర్లచే ఆమె ఓటు ప్రతిజ్ఞ చేయించి, నూతన ఓటర్లకు ఎపిక్ కార్డులను పంపిణీ చేశారు. సీనియర్ సిటిజన్స్ ను సన్మానించారు. శాసనసభ ఎన్నికల శిక్షణలో పాలుపంచుకున్న జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్స్ ను సర్టిఫికెట్ తో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ ఓటర్ డే జరుపుకోవడం ద్వారా ఓటు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం జరుగుతుందనీ, ప్రభుత్వాలను మార్చే శక్తి ఓటుకే ఉందనీ అన్నారు. 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలనీ, ఓటు హక్కు కలిగిన వారు ప్రతి ఒక్కరు ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు వేయాలనీ సూచించారు. మీ ఓటు మీ బాధ్యత అని అన్నారు. నూతన ఓటర్లను, దేశంలో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసిన సీనియర్ సిటిజనులను సన్మానించడం సంతోషంగా ఉందనీ అన్నారు. గత నవంబర్ లో జరిగిన శాసనసభ ఎన్నికలలో అందరు పాల్గొని విజయవంతం చేశారనీ, ఎన్నికలంటే ఓటర్లు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులే కాదు ఆ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించిన అధికారులు కూడా ముఖ్యమైనవారే అని అన్నారు. ఎన్నికల సీఈవో నుండి బూత్ లెవెల్ అధికారులైన అంగన్వాడీల వరకు కూడా ప్రతి ఒక్కరు ఎన్నికల విధులను



నిష్పక్షపాతంగా నిర్వహిస్తారనీ, జిల్లాలోని ఎన్నికల మాస్టర్ ట్రైనర్లు ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ తో పాటు పూర్తి ఎన్నికల ప్రక్రియలో పాల్గొని విజయవంతం చేశారనీ, అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డిఓ రమేష్ బాబు, సిద్దిపేట అర్బన్ తాసిల్దార్ దిలీప్ కుమార్, సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, బిఎల్ఓ లు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పదవీ ముగిస్తున్నా.. బిల్లులు ఎప్పుడో?

నవతెలంగాణ - న్యాల్‌కల్



ఈ నెల 31న గ్రామ పంచాయతీల సర్పంచ్ల పదవీకాలం ముగుస్తుందని, కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్‌ల పదవ కాలంపై ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదని సర్పంచుల ఫోరం మండల వైస్ ప్రెసిడెంట్ మెటల్‌కుంట పీటర్‌రాజు అన్నారు. మండలంలో 37 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి స్పష్టత ఎప్పుడు వస్తుందో ఎదురుచూపులే మిగిలాయని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు, వాటర్ సప్లై, విద్యుత్తు, సీసీరోడ్లు, డ్రైనేజ్ వంటి పనులు చేసినప్పటికీ లక్షల్లో బిల్లులు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. బిల్లులు రాలేకపోవడంతో ఆయా గ్రామాల సర్పంచులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కొత్త ప్రభుత్వం వెంటనే సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు.

నవతెలంగాణ ప్రజల పక్షం



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నవతెలంగాణ ప్రజల పక్షపాతి అని, ప్రజల గొంతుక నీతి నిజాయితీ గల పేపర్ అని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్ స్వరూప్ సెట్కార్ అన్నారు. గురువారం నవ తెలంగాణ క్యాలెం డర్ ఆవిష్కరించారు. నిరంతరం ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి పరిష్కార మార్గాలను చూపాలని సూచించారు. నవ తెలంగాణ నారాయణఖేడ్ రిపోర్టర్ అరుణ్, ప్రవీణ్ , లీగల్ సెల్ బూజిరెడ్డి, ఏజీపీ లక్ష్మణరావు, న్యాయవాదులు దిలీప్ రెడ్డి, రాజు నాయక్, సుధాకర్, విజయ్ కుమార్, నర్సింగ్ రావు, సాయిలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువలు కాపాడాలి



నవతెలంగాణ ఝరాసంగం

ఓటర్లు ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, దానికోసం పాలకులను ఎన్నుకోవడానికి కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సంజీవరావు అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్ ఆవరణలో గురువారం జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా కార్యాలయావరణ నుండి మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు ప్రజాస్వామ్య విలువలను కాపాడే విధంగా ఉండాలన్నారు. ప్రపంచంలో గొప్ప ప్రజాస్వామ్య దేశంలో జాతీయ నాయకులు ఓటరు విధానంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని తెలిపారు. కుప్పా నగర్ గ్రామంలోని పాఠశాల విద్యార్థులు జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్లెక్సీలతో ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయక్ తహసిల్దార్ యాసిన్, ఆర్ఐ రామారావు, ఏపీఎం బాలకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ జనార్ధన్, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఆయా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ అధ్యక్షుడికి స్వాగతం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హైదరాబాద్‌లో జరిగే కాంగ్రెస్ కమిటీ సమావేశానికి హాజరైన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ స్వాగతం పలికారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.

సమాజ స్థితిగతులను మార్చే శక్తి ఓటుకు మాత్రమే

- మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట



సమాజ స్థితిగతులను మార్చే శక్తి ఓటుకు మాత్రమే ఉందని బిజెపి సీనియర్ నాయకులు, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ అన్నారు.జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని భారతీయ జనతా యువ మోర్చ ఆధ్వర్యంలో గురువారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన నూతన ఓటరు నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం అన్ని రంగాల్లో నిర్మితం కావడానికి కారణం యువతీ యువ కులే అన్నారు.సమాజం కోసం, జనం కోసం మంచి నాయకున్ని ఎన్నుకోవాలంటే ఓటు వేసే ముందు ఆలోచించి వేస్తే మంచిదని సూచించారు. పౌరుడి అస్తిత్వానికి ప్రతీక ఓటు అన్నారు. ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటరు పై వుందని పేర్కొన్నారు.అనంతరం కార్యక్రమంలో భాగంగా ప్రధాని వీడియో ద్వారా యువతకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట అసెంబ్లీ కన్వీనర్ ఉపేందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషన్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సురేష్ గౌడ్, గోనె మార్కండేయులు, చింత సంతోష్, దినేష్, శ్రీకాంత్ రెడ్డి, నాగరాజు, చంద్రశేఖర్ గౌడ్, కళ్యాణ్, ప్రవీణ్ రెడ్డి, కమ్మ శ్రీనివాస్, ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన పెంచాలి

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం



ఓటరు నమోదుపై అవగాహన పెంచాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శివ సాయి జెట్లింగ్ అన్నారు. బొల్లారం పారిశ్రామిక వాడలో లక్ష జనాభా ఉన్న 30 వేలకు మించి ఓట్ల నమోదు కార్యక్రమం జరగడంలేదని, ఎలక్షన్ కమిషన్ ఓటరు నమోదుపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బొల్లారంలో 22 వేల ఓట్లు మాత్రమే పోలింగ్ అవుతోందన్నారు. లక్ష జనాభా ఉంటే అందులో 30 వేలు మాత్రమే ఓటర్ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు, వలస కార్మికులు పెద్దగా ఆసక్తి చూపడం లేదన్నారు. దీనిపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

కుస్తీ పోటీలో ఉద్గిర్‌వాసి గెలుపు



నవతెలంగాణ-న్యాల్ కల్

మండలంలోని రత్నాపూర్ గ్రామంలో శ్రీరామ్ ప్రజాసేన ఆధ్వర్యంలో మైబూబ్ సుభాని దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కుస్తీ పోటీలకు తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్రలకు చెందిన 40 మంది మల్లయోధులు హాజరయ్యారు. ఈ పోటీల్లోత బీర్నెల్లి, ఉద్గిర్‌కు మల్లయోధులు పోటీ పడ్డారు. మహారాష్ట్ర ఉద్గిర్‌వాసి ఫైనల్ కుస్తీ పోటీలో విజయం సాధించాడు. విజేతకు రూ.5 తులాల వెండి కడియం అందజేశారు. ఉర్సులో పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హద్నూర్ ఎస్సై రామునాయుడు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. సర్పంచ్ రవి, శాంత కుమార్ పాటిల్, జై శ్రీరామ్ ప్రజాసేన అధ్యక్షుడు జనార్దన్‌గౌడ్, సురేందర్, జైనొద్దీన్, షబ్బీర్, శివకుమార్ పాల్గొన్నారు.

అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలి

- తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట

సమకాలీన, సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలపట్ల కవులు అవగాహన పెంపొందించుకోవాలని తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి అన్నారు. వెన్నెల సాహితీ సంగమం ఆధ్వర్యంలో సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన కలకుంట్ల జగదయ్య రచించిన "గీతామాధుర్యము" పుస్తకావిష్కరణసభలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సాహిత్యంలో అనేక ప్రక్రియలున్నప్పటికీ అంతిమ ప్రయోజనం ఒకటేనని, మనిషిని మనిషిగా చూసే సమాజం, మానవీయవిలువలతో కూడిన జీవనాన్ని కొనసాగించడం అలవర్చడమేనని తెలిపారు. ముందుతరం రచయితలు అపారమైన సాహిత్య సంపదను మనకు అందజేశారని, అందుకు అనుగుణంగా సాహిత్య, సాంస్కృతిక విలువలను పెంపొందించే రచనలు చేయడం రచయితల బాధ్యత అన్నారు. సాహిత్యం ఒక బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. సాహిత్యం చాలాశక్తివంతమైన పాత్రను



పోషిస్తుందని, సాహిత్యంతోనే, సమాజంలో అనేక మార్పులు సంభవించాయని తెలియజేశారు. బాధ్యతాయుతం రచనలు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వెన్నెల సాహితీ సంగమం బాధ్యులు వంగరనరసింహారెడ్డి, పర్కపెల్లియాదగిరి, రామచంద్రరావు, శ్రీధర్, స్రవంతిమహిపాల్, ఉమాశంకర్, సుధాకర్, బాలసరస్వతి, మహమూద్ పాషా, ప్రతాపరెడ్డి, నరసింహారెడ్డి, వెంకటయ్య, యేసురాజు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడుతున్న కౌన్సిలర్‌పై చర్యలు తీసుకోవాలి

- వార్డులో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్న సీపీఐ(ఎం) బృందం

నవతెలంగాణ-చేర్యాల

అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న చేర్యాల మున్సిపాలిటీ రెండో వార్డు కౌన్సిలర్ చెవిటి లింగంపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) చేర్యాల పట్టణ నాయకులు పోలోజు శ్రీహరి డిమాండ్ చేశారు. పట్టణంలోని రెండో వార్డులో గురువారం సీపీఐ(ఎం) బృందం పర్యటించి వార్డులో నెలకొన్న సమస్యలను తెలుసుకుంది. అనంతరం శ్రీహరి మాట్లాడుతూ వార్డులో ఉన్న అనేక సమస్యలను వార్డు ప్రజలు తమ బృందం దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రధానంగా మంచినీటి కొరత తీవ్రంగా ఉందని, మంచినీరు రాక దాదాపు 20 రోజులు కావస్తున్నప్పటికి కౌన్సిలర్ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, చెత్తాచెదారంతో వార్డు మొత్తం కంపు కొడుతుండడంతో ఈగలు, దోమల బెడద విపరీతంగా ఉందన్నారు. వీధిలైట్లు సరిగా పని చేయకపోవడంతో ప్రజలు చీకట్లో మగ్గుతున్నారని, రాత్రిపూట బయటకు వెళ్లాలంటే భయమేస్తుందని కాలనీవాసులు తెలిపారని పేర్కొన్నారు. వార్డులో అక్కడక్కడ వేసిన సీసీ రోడ్లలో నాణ్యత లేదని, ఎక్కువ శాతం డస్ట్ తో వేశారన్నారు. పట్టణంలోని 12 వార్డులకు ప్రభుత్వం ఒక్కొక్క వార్డుకు రూ. కోటి చొప్పున మంజూరు చేసిందని ఈ వార్డు



కౌన్సిలర్ అభివృద్ధికి కేటాయించిన రూ. కోటి ని వార్డు అభివృద్ధికి ఖర్చు పెట్టకుండా అందులోని కొంత డబ్బును నాలుగో వార్డు కౌన్సిలర్ కు అప్పగించి పర్సంటేజ్ తీసుకున్నారని ఆరోపించారు. కౌన్సిలర్ పూర్తిగా అవినీతిలో కురుకుపోయాడని ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బృందం లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండకింది అరుణ్, పట్టణ నాయకులు ముస్త్యాల ప్రభాకర్, ఇప్పకాయల శోభ, రాళ్లబండి భాస్కర్, బోయిని మల్లేశం, ఆముదాల రంజిత్ రెడ్డి, ఇప్ప కాయల రాములు, కొమ్ము రాజుల వెంకటయ్య, దొనికెల కనక లక్ష్మీకమలపురం లక్ష్మీ పాల్గొన్నారు.

ఆచార్యలో వంటలు అదుర్స్



నవతెలంగాణ జహీరాబాద్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జహీరాబాద్ పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన వివిధ రకాల పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ పోటీలలో డిగ్రీ ప్రథమ ద్వితీయ తృతీయ సంవత్సరం విద్యార్థులు పలు రకాల వంటకాలు ప్రదర్శించారు. ప్రథమ ద్వితీయ తృతీయ వంటకాలను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. ప్రిన్సిపల్ అండ్ ఎన్ ఎస్ ఎస్ చైర్మన్ డాక్టర్ చింతల హరికుమార్, కళాశాల డైరెక్టర్లు జి శ్రీనివాస్ రెడ్డి ఎం వెంకటరామిరెడ్డి ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కే నందు గౌడ్ డి విజయలక్ష్మి మరియు అధ్యాపకులు నర్సింలు రమేష్ నికిత దీపిక శ్వేత లావణ్య కరుణ ఇర్షద్ వైష్ణవి పాల్గొన్నారు

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

- జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.సర్వేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఒక వజ్రాయుధమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.సర్వేశ్వర్ రెడ్డి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం చేర్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే జాతీయ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు గా నమోదు చేయించు కొని తప్పకుండా ఎన్నికల్లో ఓటు వేసి ఓటింగ్ శాతం పెంచాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా



ఓటు ను సద్వినియోగం చేసుకొని సరైన నాయకుడిని ఎన్నుకున్నపుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని తెలిపారు.తద్వారా అవినీతి రహిత సమాజం ఏర్పడుత ుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర సీనియర్ అధ్యాపకులు ఏ.వెంకటేశ్వర్లు, ఎల్.పర్శ రాములు, బి.విద్యాసాగర్, జి.రవి,కె.స్వప్న, ఎన్.శ్యాంసు ందర్, పి.స్వప్న బి. చంద్రమోహన్, బి.అనూష, జి.సంపత్, బి.రేవతి, బి.మనోహర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు


నవతెలంగాణ-దుబ్బాక

మా కౌన్సిలర్ అంటూ బీరాలు పలుకుతున్న మట్ట మల్లారెడ్డి అసలు నీ పార్టీలోనే ఉన్నాడా? ఈ మధ్యనే ఆయన కాంగ్రెస్ నేత మైనంపల్లి హనుమంతరావును తన బండిపై ఊరంతా తిప్పి విందు భోజనం ఇచ్చాడని, ఆయన ఏ పార్టీలో ఉన్నట్లో మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు చెప్పాలని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. గురువారం దుబ్బాకలో విలేకరులతో వారు మాట్లాడారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధే ఆకాంక్షగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పనిచేస్తున్నాడని,ప్రభుత్వం ఏదైనా దుబ్బాక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిని, పలువురు మంత్రులను కలిశాడన్నారు. రఘునందన్ రావు ఎమ్మెల్యేగా ఉన్న మూడేళ్లలో ఏ మంత్రినైనా కలిసి దుబ్బాక అభివృద్ధి



కోసం ఒక్క రూపాయిని అడిగిన దాఖలాలున్నాయా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు రఘునందన్ రావుకు లేదన్నారు. కౌన్సిలర్ ఆస యాదగిరి,బీఆర్ఎస్ నాయకులు అధికం బాలకిషన్ గౌడ్, మూర్తి శ్రీనివాస్ రెడ్డి, పడాల నరేష్, గుండెల్లి ఎల్లారెడ్డి పలువురున్నారు.

అవుసులోనిపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం




నవతెలంగాణ వర్గల్

మండలంలోని అవుసులోని పల్లి గ్రామంలో పశుగణాభివృద్ధి, పశు సంవర్ధక శాఖ వారు డాక్టర్ మోహన్ లాల్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా పశువులకు గర్భనిర్ధారణ పరీక్షలు, కృత్రిమ గర్భధారణ, గర్భకోశ వ్యాధులకు చికిత్స, దూడలకు నట్టాల నివారణ మందును పంపిణీ చేశారు. శిబిరంలో గ్రామ సర్పంచ్ కరుణాకర్ వి ఏ వెంకటరాజ్యం, గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్ గౌడ్, గోపాలమిత్ర అధ్యక్షుడు సిద్దిపేట జిల్లా సింగ ం రాజు యాదవ్, ఆంజనేయులు, సురేష్, పాడి రైతులు పాల్గొన్నారు

శిక్షణ శిబిరానికి తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హైదరాబా ద్‌లోని ఎల్బీసీ స్టేడియంలో ఏఐసీ సీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేల సమక్షంలో జరిగే కాంగ్రెస్ కమిటీ శిక్షణ శిబిరానికి హుస్నాబాద్ నుండి గురువారం కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. హుస్నాబాద్ టౌన్ , రూరల్ వివిధ మండలాల బూత్ లెవెల్ కన్వీనర్లు సభకు వెళ్లారు. గ్రామ కన్వీనర్‌లు బొంగోని శ్రీనివాస్. పంపర సంపత్, వెన్న రాజు, బత్తుల మల్లికార్జున్, మామిడి రాజు, మడప యాదవ రెడ్డి పాల్గొన్నారు.

వెంచర్ మూసివేత


- తహసీల్దార్ సందర్శించి అక్రమ వెంచర్‌గా ప్రకటన
- వెంచర్ నిర్వాహకులకు హెచ్చరికలు జారీ

నవతెలంగాణ-బెజ్జంకి

నవతెలంగాణ దినపత్రికలో గురువారం ప్రచురించిన 'అంతా మాటలపైనే' అనే కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. మండల పరిధిలోని పోతారం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన అక్రమ వెంచర్‌పై గురువారం ప్రభుత్వాధికారులు కొరడా ఝుళిపించారు. తహసీల్దార్ ఎర్రోల్ల శ్యామ్ వెంచర్ ప్రాంతాన్ని పంచాయతీ కార్యదర్శి నాగు జ్యోతితో కలిసి సందర్శించారు. ఎలాంటి అనుమతుల్లేకుండానే అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేశారని గుర్తించి లేఅవుట్




అంతా మాటలపైనే..



హద్దులను తొలగించారు. ప్రభుత్వ అనుమతుల్లేకుండా అక్రమ వెంచర్లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు. అనుమతుల్లేని వెంచర్ల యందు ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోవద్దని ఆయన సూచించారు.